అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 05 జనవరి 2024 పేజీలు : 04

# వైసీపీ పార్టీ ఆరుగురిలో టికెట్ దక్కేదెవరికో..?


ఎమ్మెల్యే తిప్పేస్వామి


న్యాయవాది గోపినాథ్


జడ్పిటిసి భూతరాజు


న్యాయవాది అశ్వర్థనారాయణ


సిఐ శుభకుమార్


ప్రసాద్

**మడకశిర టౌన్, జనవరి 4 ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికలు మరో 2 నెలల సమయం ఉన్నందున ఎమ్మెల్యే టికెట్ రేసులో ఉన్న అభ్యర్థులు మడకశిర నియోజకవర్గంఒలని గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారంలో నిమగ్నమయ్యారు. ముఖ్యంగా వైఎస్ఆర్‌సిపిలో టికెట్ కోసం అధిష్టానం వద్ద ముమ్మరంగా ప్రయత్నాలు చేసుకోవడంలో నిమగ్నమయ్యారు. అదిస్టానం దాదాపు 60 మందికి పైగా సిట్టింగ్‌లకే టికెట్ ఇవ్విడం లేదని సిట్టింగ్ ఎమ్మెల్యేలు గమనించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యేలపై వస్తున్న ఆరోపణలు రాకుండా చూసుకోవాలని లేకుంటే టికెట్ కట్ చేస్తానని కరాఖండిగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సమావేశంలో అనంత సమక్షంలో చెప్పిన విషయం విధితమే. ప్రస్తుతం మడకశిర నియోజకవర్గంలో మాత్రం ఎవరికీ వారే ఎమునాతీరే అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుం ఉన్న ఎమ్మెల్యే తిప్పేస్వామి రెండు సార్లు ప్రత్యర్థులపై కొంత మేర మెజార్టీతో విజయం సాధించారు. ముచ్చటగా మూడోసారి సైతం తమకే టికెట్ వస్తుందని, అధిష్టానం తన పనితీరును చూసి తనకే టికెట్ ఇస్తుందనే నమ్మకం ఉందని, అందుకోసమే పార్టీ ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా పని చేస్తున్నానని, అదే విధంగా ప్రభుత్వ పథకాలను గ్రామాల్లో తిరుగుతూ ప్రచారం చేస్తున్నానని ఎమ్మెల్యే తిప్పేస్వామి ధీమాలో ఉండగా, కర్నూలు జిల్లాకు చెందిన విజయవాడలో సిఐగా విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ ఉన్నతాధికారి గత కొన్ని నెలలుగా నియోజకవర్గంలో మకాం వేసి గ్రామాల్లో పర్యటిస్తూ అనుచరగణాన్ని కూడాగట్టుకొని ముందుకు సాగుతున్నారు. మడకశిర మండలానికి చెందిన హరే సముద్రం గ్రామ నివాసి అయినటువంటి న్యాయవాది అశ్వర్థ నారాయణ సైతం టికెట్ రేసులో ఉన్నారు. ఒకతాటిపై ఉన్న పార్టీని చీల్చి గ్రూపులు చేస్తే పార్టీ కార్యకర్తలు తలో దారి చూసుకుంటారనే ఆలోచనతో ఉన్నారని, పార్టీని నమ్ముకుని ఉన్న నాయకులు, కార్యకర్తలు గ్రూపులకు తావు ఇవ్వకుండా అధిష్టానం టికెట్ ఎవరికి ఇచ్చిన పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటామని న్యాయవాది అశ్వర్థనారాయణ తెలిపారు. తాను కూడా టికెట్ రేసులో ఉన్నానని తెలిపారు. పట్టణానికి చెందిన న్యాయవాది గోపినాథ్ పార్టీ ఆవిర్భావం నుంచి వైసీపీ కార్యకర్తగా పని చేస్తూ అప్పట్లో టిడిపి ప్రభుత్వం హయాంలో కౌన్సిలర్ అభ్యర్థులు కరువైన సమయంలో కూడా ఏడవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేశారు. వైఎస్ఆర్‌సిపి జిల్లా లీగల్ సెల్ మెంబర్‌గా పని చేస్తూ అనంతరం మడకశిర తాలూకా లీగల్ సెల్ అధ్యక్షుడుగా కూడా పార్టీలో క్రియాశీలకంగా పని చేశారు. ఇప్పటికీ కూడా పార్టీ కార్యకర్తలపై ఎటువంటి కేసులు నమోదుదైనా కూడా వారి నుంచి ప్రతిఫలం ఆశించకుండా పార్టీ కోసం కృసి చేస్తూ వస్తున్నాడు. గోపినాథ్‌పై ప్రజల్లో మంచి అభిప్రాయం కలిగి ఉంది. న్యాయవాది గోపినాథ్ కూడా పార్టీ అధిష్టానంలో తనపేరు పరిశీలనలో ఉందని, పట్టు వీడని విక్రమార్కుని లాగా నియోజకవర్గంలో పర్యటిస్తున్నానని తెలిపారు. అదే విధంగా గుడిబండ మండలానికి చెందిన బిహెచ్.రాయుడు కూడా నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలు చేస్తూ సొంత క్యాడర్‌ను పెంచుకోవడంలో నిమగ్నమయ్యారు. గుడిబండ మండలానికి చెందిన జడ్పిటిసి బూత్‌రాజు కూడా ఎమ్మెల్యే టికెట్ కోసం వివ్వప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఇతనికి లోకల్ సీనియర్ లీడర్ల సపోర్టు కూడా ఉన్నట్లు సమాచారం. జడ్పిటిసి బూత్‌రాజు, కూడా ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నానని, ప్రజల్లో ప్రచారం నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. మడకశిర పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగ విధులు నిర్వర్తిస్తున్న ప్రసాద్‌గా ఎ మ్మెల్యే టికెట్‌కు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. మరికొంత మంది సినీ డైరెక్టర్ ధనరాజ్, డాక్టర్ దినకర్, ఉపాధ్యాయులు కూడా టికెట్ ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారని వారు కూడా గ్రామాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తూ యువకులను చేరదీస్తూ ముందుకు దూసుకెళ్తున్నారు. ఎమ్మెల్యే తిప్పేస్వామికి సొంత పార్టీలోనే ముప్పులు తిప్పలు పెడుతున్న దానికి కారణం ఆయనపై ఉన్న అవినీతి ఆరోపణలేనని గట్టిగా ప్రజలు చర్చించుకుంటున్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఈ ఆరుగురిలో ఆశావహుల్లో ఎవరికి ఎమ్మెల్యే టికెట్ ఇస్తూ వారి ఆశీస్సులు ఎవరికి దక్కుతుందో వేచి చూడాల్సి ఉంది.

# కాంగ్రెస్‌కు మళ్లీ మంచి రోజులు వచ్చేనా..

**- వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లో చేరికతో.. కాంగ్రెస్ అభిమానుల్లో ఉత్సాహం**

**- ఉమ్మడి అనంతపురం జిల్లాలో మూడు శాసనసభ స్థానాల్లో అలజడి - రఘువీరా.. శైలు దారెటు..**



అనంతపురం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం


ఎన్.రఘువీరారెడ్డి ఫైల్‌ఫోటో


డా.శైలజానాథ్‌రెడ్డి ఫైల్‌ఫోటో

**అనంతపురం, జనవరి 4 ప్రభాతవార్త బ్యూరో**

వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లో చేరికతో పూర్తిగా దెబ్బతిన్న కాంగ్రెస్ పార్టీ మళ్లీ బలపడుతుందా కొంత మేరైనా పోటీ ఇస్తుందా అన్నది చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ అభ్యర్థులు శాసనసభ స్థానాల్లో గెలుస్తారో లేదో కానీ ఒక మేర ఓట్లు సాధించినా అది వైఎస్ఆర్ కాంగ్రెస్‌కు నష్టం చేకూరుతుందని టిడిపి మద్దతు దారులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు తెలుగుదేశం అభ్యర్థులకు పడకుండా కాంగ్రెస్ అభ్యర్థులకు పడితే అది టీడీపీకి మైనస్ అని మా నాయకుడు వైఎస్ జగన్ కాదని వైసీపీ వారు అటు వెళ్లరని వైసీపీ మద్దతు దారులు వాదిస్తున్నారు. దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి కుమార్తె, సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సోదరి అయిన వైఎస్.షర్మిల గురువారం ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సమక్షంలో చేరడం చర్చనీయాంశమైంది. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై ఏ మేరకు ఉంటుంది. వైఎస్.షర్మిల, ఏ పోస్టు తీసుకుంటుంది, వైఎస్ షర్మిల ప్రసంగాలు ఎలా ఉంటాయన్నది చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర విభజన తర్వాత 2014, 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఇటు శాసనసభకు కానీ, అటు లోక్ సభకు కానీ ఎవరూ గెలవలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేవ్ విడిపోవడానికి కాంగ్రెస్ పార్టీ కారణం అన్న కారణంతో ఏపి ప్రజలు ఎన్నికల్లో కాంగ్రెస్ వైపు మొగ్గు చూపడం లేదని చెప్పవచ్చు. అనంతపురం జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత ఎన్.రఘువీరారెడ్డి పిసిసి అధ్యక్షునిగా 2014, 2019 ఎన్నికల్లో అభ్యర్థులను బరిలో దింపారు. అయితే రాష్ట్రంలో తెలుగుదేశం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మధ్య పోరు జరిగింది కానీ కాంగ్రెస్ ఎక్కడా నిలబడలేక పోయింది. రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ మద్దతు దారులు ఎక్కువ శాతం మంది వైఎస్ జగన్ వెంట నడిచి వైసీపీలో చేరిపోవడంతో కాంగ్రెస్ భారీగా దెబ్బతినింది. ఇప్పుడు షర్మిల కాంగ్రెస్ రాకతో ఏపి కాంగ్రెస్‌మళ్లీ బలపడుతుందా, జిల్లా కాంగ్రెస్ కార్యాలయాలు మళ్లీ కలకలలాడుతాయా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో మడకశిర మండలం నీలకంఠాపురంకు చెందిన ఎన్.రఘువీరారెడ్డి ప్రస్తుతం సిడబ్ల్యూసి మెంబర్‌గా ఉన్నారు. కర్ణాటక ఎన్నికల నుంచి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. రాబోయే ఎన్నికల్లో కళ్యాణదుర్గం అసెంబ్లీ నుంచి పోటీ చేయాలని రఘువీరారెడ్డిని కోరుతూ గత కొద్ది రోజులుగా కళ్యాణదుర్గం ప్రాంత అభిమానులు ఊరూరా తిరిగి రఘువీరారెడ్డిని గెలిపించండి అని కరపత్రాలను పంచుతున్నారు. కళ్యాణదుర్గం ప్రాంత కాంగ్రెస్ అభిమానులు ఇటీవల కళ్యాణదుర్గం నుంచి నీలకంఠాపురం వరకు పాదయాత్ర చేసి రఘువీరారెడ్డిని బరిలో దిగాలని కోరడం కూడా జరిగింది. ఈ పరిస్థితుల్లో రాబోయే ఎన్నికల్లో కళ్యాణదుర్గం నుంచి ఎన్.రఘువీరారెడ్డి లేదా ఆయన కూతురు కాంగ్రెస్ తరుపున పోటీ చేసే అవకాశం కూడా లేకపోలేదు. ఇదే సమయంలో కర్ణాటక ఎన్నికల సమయంలో రఘువీరారెడ్డి సిడబ్ల్యూసి సభ్యుని హోదాలో మడకశిరకు సమీపంలోని కర్ణాటకలోని పలు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ సమయంలో కర్ణాటకలోని తుమకూరు లోక్ సభ నుంచి పోటీ చేయాలని రఘువీరారెడ్డిని ఆ ప్రాంత కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఈ పరిస్థితుల్లో కర్ణాటక నుంచి లోక్ సభకు వెళ్లడమా, కళ్యాణదుర్గం నుంచి అసెంబ్లీకి పోటీ చేయడమా అన్నది తర్జన భర్జనకు గురవుతూ వచ్చారు. ఇటీవల జరిగిన కాంగ్రెస్ కర్ణాటక ఎన్నికల్లో తుమకూరు లోక్ సభలో మెజార్టీ అసెంబ్లీ స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఎంపిగా నిలబడేందుకు అక్కడ పరిస్థితులు బాగున్నాయి. అయితే తాజా పరిణామాల వల్ల వైఎస్ షర్మిలను కాంగ్రెస్ పార్టీ ఏపి రాజకీయాల వైపు మళ్లించే అవకాశం ఉండటంతో సిడబ్ల్యూసి సభ్యులు ఎన్.రఘువీరారెడ్డి ఆంధ్రప్రాంతాన్ని వదిలి కర్ణాటకకు వెళ్లి పోటీచేసే అవకాశాలు తక్కువగా ఉన్నాయని చెప్పవచ్చు.

### మాజీ మంత్రి శైలజానాథ్ దారెటు :

శింగనమల మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రి డా.శైలజానాథ్ ఎన్.రఘువీరారెడ్డి తర్వాత పిసిసి అధ్యక్షునిగా పని చేశారు. అనంతపురం జిల్లాలోని శింగనమల నుంచి గెలుపొంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ హయాంలో మంత్రిగా కూడా పని చేశారు. దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు డాక్టర్ శైలజానాథ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉండేది. అయితే కాంగ్రెస్ పరిస్థితి దెబ్బతింటూ రావడంతో ఈ ఎన్నికల్లో డాక్టర్ శైలజానాథ్ తెలుగుదేశం లేదా వైసీపీ వైపు వెళ్లే అవకాశం ఉందని గత కొద్ది నెలలుగా సోషియల్ మీడియాలో చర్చ జరిగింది. ఇటీవల కాలంలో పార్టీ కార్యక్రమాల్లో కూడా అంతంత మాత్రంగానే పాల్గొంటున్నారు. వైఎస్.షర్మిల కాంగ్రెస్‌లో చేరికతో మాజీ మంత్రి డాక్టర్ శైలజానాథ్ మళ్లీ యాక్టివ్ అవుతాడా.. శింగనమల నుంచి పోటీ చేస్తాడా లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది. వైఎస్.షర్మిల చురుగ్గా పాలొ ్గంటే ఉమ్మడి అనంతపురం జిల్లాలో కళ్యాణదుర్గం, శింగనమల, మడకడశిర నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ కొంత బలపడే అవకాశం ఉంది. సిడబ్ల్యూసి సభ్యులు ఎన్.రఘువీరారెడ్డి క్రియాశీలకంగా వ్యవహరిస్తే పార్టీ మరింత బలపడే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.

# విద్యతోపాటు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలి

**- రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రటరీ పి.ఎస్.ప్రద్యుమ్న**


క్రీడాకారులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సెక్రటరీ

**పెనుకొండ, జనవరి 4 ప్రభాతవార్త**

నేటి యువత విద్యతోపాటు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని క్రీడలు యువజన సర్వీసులు, రోడ్లు భవనాల శాఖ రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రెటరీ పి.ఎస్.ప్రద్యుమ్న అన్నారు. గురువారం పట్టణంలోని పరిటాల శ్రీరాములు డిగ్రీ కళాశాలలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జాన్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, సబ్ కలెక్టర్ అపూర్వ భరత్‌తో కలిసి ప్రిన్సిపాల్ సెక్రెటరీ పరిశీలించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో పరిచయం చేసుకొని క్రీడల నిర్వహణ నియమ నిబంధనలు క్రీడాకారులు తెలుసుకోవాలని సూచించారు. ఏపి సచివాలయ తరుపున ఆడుతున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. క్రీడల్లో యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొని పెంపొందించుకోవాలని తెలిపారు. ప్రపంచ స్థాయిలో ప్రస్తుత క్రీడాకారులు క్రీడల్లో ఎదగాలని ఆకాంక్షించారు. మండల స్థాయి నుంచి ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనడం జరుగుతుందన్నారు. అందువల్ల ప్రతి క్రీడాకారులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నందున విభిన్న ప్రతిభా నైపుణ్యాలతో రాష్ట్రానికి జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని, ఈ క్రీడల్లో క్రీడాకారులు తమ ప్రతిభ పాఠశాలను ప్రదర్శించాలన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ సెక్రెటరీ కలెక్టర్ ఒక జట్టుగా, మరొక జట్టుగా జాయింట్ కలెక్టర్ సబ్ కలెక్టర్‌లు కాసేపు షటిల్ ఆడి క్రీడాకారులను విద్యార్థులను ఉత్తేజపరిచారు. అనంతరం పెనుకొండ కొండపై ఉన్న శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కొండపై నిర్మించిన రోడ్డు పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రూ.1350 లక్షలతో ఆరు కిలోమీటర్ల మేరకు నాణ్యత కలిగిన రోడ్డు నిర్మించినందుకు సంబంధిత శాఖ ఇంజినీర్లను ప్రిన్సిపాల్ సెక్రెటరీ అభినందించారు. ఆ తర్వాత పపక్కనే ఉన్న కోనేరును పరిశీలించారు. ఇస్కాన్ ప్రతినిధులతో మాట్లాడారు. అనంతరం ట్రాన్స్‌పోర్టు కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి శాఖాపరమైన పనితీరు గురించి ఆర్డిఓ కరుణ సాగర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఆన్‌లైన్ పర్మిట్ల ప్రక్రియను నేరుగా పరిశీలించారు. అనంతరం పెనుకొండ నుంచి బయల్దేరి పుట్టపర్తి కోడూరు నేషనల్ హైవే రోడ్డు నిర్మాణపు పనులను ప్రిన్సిపాల్ సెక్రెటరీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఆర్ అండ్ బి సంజీవయ్య, డి.నాగరాజు, ఏఈ వెంకటేష్, తహశీల్దార్ సురేష్, కమిషనర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

కొండపై ప్రిన్సిపాల్ సెక్రెటరీ, జిల్లా కలెక్టర్



# చెన్నేకొత్తపల్లి పోలీస్ స్టేషన్‌పై ఏసిబి దాడులు

**- కనగానపల్లి ఎస్సై హనుమంతరెడ్డిని అదుపులోకి తీసుకున్న ఏసిబి అధికారులు**

**అనంతపురం, జనవరి 4 ప్రభాతవార్త బ్యూరో**

శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి పోలీస్ సర్కిల్ పరిధిలోని సికెపల్లి మండల కేంద్రంలో ఉన్న పోలీస్‌స్టేషన్ ఏసిబి అధికారులు గురువారం దాడులు చేశారు. కనగానపల్లి ఎస్సై హనుమంతురెడ్డిని ఏసిబి అధికారులు ఒక కేసుకు సంబంధించి అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలియవచ్చింది. ఈ దాడులకు సంబంధించి ఏసిబి అధికారులు అధికారికంగా పూర్తి వివరాలు ప్రకటించాల్సి ఉంది. బాధిత వర్గాల నుంచి అందిన సమాచారం మేరకు వివరాలు పరిశీలిస్తే.. కనగానపల్లి మండలానికి చెందిన ఒక కులాంతర వివాహం కోసం లక్షలాది రూపాయలు కనగానపల్లి పోలీసులు డిమాండ్ చేయడంతో వరుడు ఏసిబి అధికారులను సంప్రదించినట్లు తెలియవచ్చింది. కనగానపల్లి మండలం రాంపురం గ్రామంలో ప్రేమ వివాహం చేసుకున్న మేజర్ల విషయంలో పోలీసులు నగదు డిమాండ్ చేసినట్లు, ఫార్మాలిటీ ఇవ్వకపోతే ఫోక్సు కేసునమోదు చేస్తాని వరుడుపై పోలీసులు బెదిరింపులు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. తాము మేజర్‌లము అయినందున కులాంతర వివాహంలో ప్రోత్సహించకపోగా డబ్బులు ఎందుకు అడుగుతున్నారని వరుడు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ పరిస్థితుల్లో యువతిని మర్చిపోవాలని లేకుంటే ఫోక్సో చట్టం నమోదు చేస్తామని వరుడు నీ బెదిరించినట్లు తెలిసింది. మా ఫార్మాలిటీ ఇస్తే కేసు లేకుండా చూస్తామని ప్రతిపాదన పోలీసుల ప్రతిపాదన చేయగా బాధితులు ఏసిబి అధికారులను ఆశ్రయించినట్లు తెలియవచ్చింది. బాధిత వరుడు మధ్యవర్తి ద్వారా డబ్బులు ఇచ్చేందుకు సికెపల్లి పోలీస్‌స్టేషన్‌కు గురు వారం రాగా ఏసిబి అధికారులు దాడి చేసి పట్టుకున్నట్లు, రాత్రి పొద్దుపోయే వరకు ఏసిబి అధికారులు విచారణ జరుగు తున్నట్లు సమాచారం.. పూర్తి వివరాలను పోలీస్ అధికారులు, ఏసిబి అధికారులు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

సికెపల్లి పోలీస్ స్టేషన్ (ఫైల్‌ఫోటో)






సికెపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏసిబి అధికారులు విచారిస్తున్న దృశ్యం

# తొలితరం సాగునీటి ప్రాజెక్టుల పోరాట యోధుడు అనంత

**- నేటితరం నేతలకు స్పూర్తి ప్రదాత అనంత వెంకటరెడ్డి - నేడు అనంత వెంకటరెడ్డి 24వ వర్ధంతి**


మహానేత వైఎస్ఆర్‌తో అనంత వెంకటరెడ్డి (ఫైల్‌ఫోటో)


దివంగతనేత అనంత వెంకటరెడ్డి (ఫైల్‌ఫోటో)

**అనంతపురం సిటీ, జనవరి 4 ప్రభాతవార్త**

కరువు నిలయమైన అనంతపురం జిల్లాలో తొలి తరం సాగునీటి ప్రాజెక్టుల పోరాట యోధుడిగా దివంగత నేత అనంత వెంకటరెడ్డి జిల్లా ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయారు. జిల్లాలో

మిగతా 3లో...

# ధర్మవరంలో పాదయాత్ర ప్రారంభించిన పరిటాల శ్రీరామ్

**- 4 నెలల్లో మీ సమస్యల పరిష్కారానికి తొలి అడుగు పడుతుందని శ్రీరామ్ ప్రజలకు హామీ**


పాదయాత్ర నిర్వహిస్తున్న పరిటాల శ్రీరామ్

**ధర్మవరం, జనవరి 4 ప్రభాతవార్త**

ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ధర్మవరం పట్టణంలో గురువారం పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రకు తొలిరోజే మంచి స్పందన కనిపించింది. ధర్మవరానికి

మిగతా 4లో...

# జగనన్న కాలనీల్లో నిర్దేశిత లక్ష్యాల సాధనకు కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరున్‌బాబు

**శ్రీసత్యసాయి జిల్లా, జనవరి 04, ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు జగనన్న ఇళ్ళ నిర్మాణాలలో పురోగతి సాధించాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరం నందు నవరత్నాలు, పేదలందరికీ ఇళ్ళు అనే కార్యక్రమం అమలు తీరుపై హౌసింగ్ డిఇ, ఎఇలతో వివిధ ఏజెన్సీలు, జిల్లాలోని హౌసింగ్ పురోగతిపై ప్రత్యేక సమీక్షా సమావేశంను హౌసింగ్ పిడి వెంకటనారాయణ, ఓఎస్‌డి చంద్రమౌళి, డి.ఆర్.డిఎ పిడి నరసయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి రషీద్ ఖాన్, ఎస్‌సిపిఆర్ గోపాల్ రెడ్డి, మెప్మా అధికారి విజయలక్ష్మి తదితరులతో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు,

మిగతా 4లో...

02ATP27_02ATP27.qxd 04-01-2024 PM 10:39 Page 1



## తలారి రంగయ్యను సన్మానించిన వైకాపా నాయకులు

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 4 ప్రభాతవార్త


ఎంపి తలారి రంగయ్యను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం పార్లమెంట్ సభ్యులు, కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ తలారిరంగయ్యని మున్సిపల్‌కార్యాలయంలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, కళ్యాణదుర్గం పురపాలక సంస్థ చైర్మన్ తలారి రాజ్‌కుమార్, కురుబ సంఘం రాష్ట్ర నాయకులు దొనస్వామి, పార్టీ ముఖ్య నేతలు,నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొని పార్టీ ఇతర విషయాలపైచర్చించారు.అనంతరంఎంపి తలారిరంగయ్యనుఘనంగా సన్మానించారు.

## 10వ తరగతి విద్యార్థులకు ఉచిత మెటీరియల్ పంపిణీ

శెట్టూరు, జనవరి 4 ప్రభాతవార్త


మెటీరియల్ పంపిణీ చేస్తున్న దృశ్యం

మండలంలోని లక్ష్మంపల్లి గ్రామంలో 10వ తరగతి విద్యార్థులకు ఉచిత మెటీరియల్స్ అందజేత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాత వన్నూరుస్వామి సాయంతో ఉచిత మెటీరియల్స్ అందజేయడం జరిగింది. దాదాపుగా 40 మంది విద్యార్థులకు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఇచ్చినటువంటి మెటీరియల్స్ అందురూ కూడా సద్వినియోగం చేసుకుని అందులో ఉన్నటువంటి ప్రశ్న సమాధానాలను చదువుతూ వాటితోపాటు ఉపాధ్యాయులు చెప్పేటువంటి ప్రశ్నలు సమాధానాలను చదువుకుని ఈ సారి మంచి ఫలితాలు సాధజంచాలని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిరాజుద్దీన్ మాట్లాడుతూ.. ఇచ్చినటువంటి మెటీరియల్స్ సక్రమంగా వినియోగించుకుని విద్యార్థులు మంచి మార్కులు తీసుకురావాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, కళ్యాణి, రామచంద్ర, చంద్రకళ, ఒబులపతి, వీరభద్ర, నగేష్, ఆదినారాయణ, సునీత, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమైన అంగన్వాడీ కోర్కెలు తీర్చమంటే నిర్బంధాలు...

కణేకల్లు, జనవరి 04 ప్రభాతవార్త:


సమ్మె చేస్తున్న అంగన్వాడీలు...

ఎన్నికల ముందు జగన్ మోహన్‌రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన వాగ్దానం మేరకు తమ న్యాయమైన కోర్కెలు తీర్చమని అంగన్వాడీ సిబ్బంది ధర్నాలు చేస్తున్న ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని ఆ సంఘం నాయకులు ఓబులు అన్నారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాయలం ఆవరణంలో వంట చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి కోరి నాగరాజు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేయడం లేదని అందుకే ధర్నాలు చేయాల్సి వచ్చిందన్నారు. ప్రజలకు అందే సంక్షేమ పథకాలలోనూ ఎంతో శ్రమించి కష్టపడి చిన్న జీతాలతోనే పనిచేసునతన్న అంగన్వాడీలపై కక్ష సాధింపు దోరణి సాగుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ల తెరిచి న్యాయమైన అంగన్వాడీ సమస్యలు తీర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అక్రమ మద్యం స్వాధీనం..

బొమ్మనహాళ్, జనవరి 04 ప్రభాతవార్త:


స్వాదీనం చేసుకున్న అక్రమ మద్యంను చూపుతున్న పోలీసులు

మండలంలోని గోవింద వాడ క్రాస్ వద్ద గురువారం బొమ్మనహాళ్ పోలీసులు కర్ణాటక నుండి అక్రమంగా తరలిస్తున్న మద్యంను స్వాదీనం చేసుకున్నారు. ఎస్సై ఆంజినేయులు తెలిపిన వివరాల ప్రకారం బొల్లనగుడ్డం గ్రామానికి చెందిన బోయ తిప్పేస్వామి కర్ణాటక నుండి అక్రమంగా మద్యంను తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో గోవిందవాడ క్రాస్ వద్ద తనిఖీలు నిర్వహించి 288టెట్రా ప్యాకెట్లు స్వాదీనం చేసుకుని మోటర్ సైకిల్‌ను పట్టుకున్నట్లు తెలిపారు. ఇతనిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరుస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న గ్రామాల్లో ఎవరైనా కర్ణాటక మద్యం విక్రయాలు జరిపినా లేదా తరలించినా సెల్ నెంబర్ 9346010584కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారిపేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈతనిఖీల్లో కానిస్టేబుల్ నాగరాజు యాదవ్, రాజ్, కుళ్లాయప్ప, ధరమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నూతన పెన్షన్లు పంపిణీ...

రాయదుర్గం, జనవరి 04 ప్రభాతవార్త:

వైయస్ఆర్ పెన్షన్ కానుక పథకంలో భాగంగా రూ.2750 నుండి రూ.3,000వరకు ఈ నెల నుంచి పెంచిన నూతన పెన్షన్లను నేడు పంపిణీ చేయనున్నట్లు మున్సిపల్ కమీషనర్ దివాకర్‌రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పెన్షన్ వారోత్సవాల్లో భాగంగా నేడు సాయంత్రం 4గంటలకు బళ్ళారి రోడ్డు వైయస్ఆర్ విగ్రహం వద్ద నూతన లబ్దిదారులకు పెన్షన్ పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, కౌన్సిలర్లు తదితరులు హాజరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## నోటీసులు ద్వారా బెదిరించడం ప్రభుత్వం మానుకోవాలి...

రాయదుర్గం రూరల్, జనవరి 04 ప్రభాతవార్త:


24వ రోజు సమ్మెను కొనసాగిస్తున్న అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు.

గత 24 రోజుల నుండి అంగన్వాడీ వర్కర్ల సమ్మెలలో భాగంగా రాయదుర్గం మండల కేంద్రం లో సమ్మెను అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు యథావిధిగా కొనసాగించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు, సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ నిరంకుశ మొండి వైఖరివల్లే గత 24రోజులుగా సమ్మెను కొనసాగిస్తున్నా పట్టించుకోకుండా ఈ నెల 5వ తేదీన విధులకు హాజరుకాకపోతే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం నోటీసులు పంపించడం హేయమైన కార్యమని ఈవైఖరిని ప్రభుత్వం మానుకొని, మా ప్రధానమైన డిమాండ్లు ఎవైతే ఉన్నాయో వాటిని తక్షణమే పరిష్కరించాలని, లేకుంటే సమ్మె విరమించేది లేదని, ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని, లేని పక్షంలో పోరాటాన్ని మరింత ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సమ్మెకు మద్దతుగా సిఐటియు నిలిచారు.

## అన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధి జగన్ ప్రభుత్వ లక్ష్యం

- పింఛన్ పెంపు వారోత్సవాలలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

బెలుగుప్ప, జనవరి 4 ప్రభాతవార్త


పింఛన్ పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు


సభకు హాజరైన మహిళలు, వృద్దులు, ప్రజా ప్రతినిధులు

మండల కేంద్రంలో మండల అభివృద్ధి కార్యాలయం ఆవరణంలో గురువారం పింఛన్ పెంచే వారోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని, రాష్ట్రంలో 66 లక్షల మందికి వృద్దాప్యం, వికలాంగులు, వితంతువులు, చేనేత, తదుపరి పింఛన్లు మంజూరు చేస్తున్నామన్నారు. నెలకు దాదాపు 2వేల కోట్లు ప్రభుత్వం కేటాయిస్తోందని తెలిపారు. ఇలా పింఛన్ల కోసం ఇంత పెద్ద మొత్తంలో దేశంలో ఏ రాష్ట్రంలో ప్రభుత్వం ఖర్చు చేయడం లేదన్నారు. సమాజంలో అన్ని వర్గాల సంక్షేమానికి అభివృద్ధికి కట్టుబడి నవరత్నాలతో భాగంగా పేద బలహీన వర్గాలకు ప్రత్యేకించి వితంతువులకు, వృద్దుల కష్టాలు తీర్చడానికి పింఛన్ మొత్తాన్ని పెంచడంతోపాటు కొత్త పింఛన్లు కూడా మంజూరు చేసి అందించడం జరిగింది. నాడు పాదయాత్రలో పింఛన్ పెంచుతామని మాట ఇచ్చారని, నేడు అది మూడు వేలకు పెంచి మాట నిలబెట్టుకున్నారన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుని విశ్వసనీయత చాటుకున్నారన్నారు. నేడు రాష్ట్రంలో జగన్ అవ్వాతాతలకు ఒక పెద్దకొడుకులా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అనంతరం పండుగ వాతావరణంలో పెంచిన 3వేల పెన్షన్ స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు సాలీబాయ్, ఎంపిపి పెద్దన్న, జిల్లా చేనేత కార్పోరేషన్ చైర్మన్ కోదండ రాము, పార్టీ మండల అధ్యక్షులు మచ్చన్న, వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ రామాంజినేయులు, సహకార సంఘ అధ్యక్షులు శివలింగప్ప, ఆవులన్న సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాసులు, జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, వైస్ ఎంపిపి పుష్పవతి, ఉపసర్పంచుపాతన్న, సర్పంచులు రామిరెడ్డి, రమేష్, రుద్రానంద, కేశవరెడ్డి, బాబునాయక్, పురుషోత్తం, ఎంపిటిసి ప్రసాద్, ఎంపిటిసి సురేష్, రైతు విభాగం అధ్యక్షులు తిమ్మారెడ్డి, నాయకులు రమేష్‌రెడ్డి, కరుణాకర్, ఎంపిడిఓ రామచంద్రయ్య, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ

బెలుగుప్ప, జనవరి 4 ప్రభాతవార్త


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్‌టియు ఉపాధ్యాయులు 2024 సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. దీనికి ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎస్‌టియు ఇమామ్ సాబ్ తెలిపారు.

## బస్సు యాత్రను జయప్రదం చేయండి

బెలుగుప్ప, జనవరి 4 ప్రభాతవార్త


కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

మండలకేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి ఈ నెల7న జరిగే ఉరవకొండలో జరిగే బస్సు యాత్రను జయప్రదం చేయాలని మండలంలో ప్రజా ప్రతినిధులకు, కార్యకర్తలకు సమావేశంలోతెలిపి బస్సుయాత్ర కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉరవకొండ పట్టణంలో జరిగే పాతబస్టాండ్‌లో మండలం నుంచి వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జగన్ నాలుగున్నర సంవత్సరాలు చేసిన సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు తెలియజేస్తూ అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమంగా నిర్మిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

గుమ్మఘట్ట, జనవరి 4 ప్రభాతవార్త


అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాలను అరికట్టాలని బిటి ప్రాజెక్టు గ్రామంలో ఉండు ఎస్సీ కాలనీ వాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు కలెక్టర్‌కు వినతిపత్రం ద్వారా తెలియజేస్తూ.. మా కాలనీకి చ ఎందిన స్థలంలో 1994వ సంవత్సరంలో ఆర్‌డిటి స్కూల్‌ను నిర్మించామని, మిగతా స్థలములో ఎస్సీ కమ్యునిటీ హాల్‌ను నిర్మించుకుని చుట్టూ కాంపౌండ్‌వాల్ నిర్మించుకోవాలి స్థలమును వదులుకున్నాము. మేము వదులుకున్న స్థలంలో సదరు మా గ్రామంలో ఉండు లేట్ మాదిగ గుడ్డెప్ప కుమారుడు మాదిగ చెన్నప్ప అను అతను మమ్మల్ని అడగకుండా దౌర్జన్యంగా బేస్‌మెంట్‌కడుతున్నాడని, ఇతనితోపాటు లేట్ మాదిగ అంజన కుమారుడు మాదిగ బూతు రామాంజిని అను వ్యక్తి డబ్బా అంగడి పెట్టాడు. కావున అధికారులు మాదిగ చిన్నప్ప, మాదిగ బూతు రామాంజిని ఇద్దరిపై తగు చర్యలు తీసుకుని వారి నుంచి మా స్థలమును ఖాళీ చేయించి మాకు తగు న్యాయమును చేయిదురని కోరుతున్నట్లు అందులో పేర్కొన్నారు.

## ఆలయం నిర్మాణానికి నేడు పనులు ప్రారంభం

చిలమత్తూరు, జనవరి 4 ప్రభాతవార్త


ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం వెనుక భాగమున వున్న ఉప ఆలయమైన ఈరాల దేవాలయం నిర్మాణానికి శుక్రవారం నుండి పనులు ప్రారంభిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంహెచ్ నరసింహామూర్తి తెలిపారు. ఇందుకు సంబంధించి ఆలయ నమూనా ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రథోత్సవ కమిటీ అధ్యక్షులు సుంకు సుధాకర్, ఆలయ అర్చకులు, రథోత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## యుకుడు ఆత్మహత్య

డి.హిరేహాళ్ జనవరి 4 ప్రభాతవార్త

మండలంలోని పులకుర్తి గ్రామంలో శివకుమార్(31) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగింది. డి.హిరేహాళ్ ఎస్.ఐ.రంగడుయాదవ్ వివరాల మేరకు మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. కర్నాటక బళ్ళారి జిల్లా కమ్మరచేడుకు చేందిన వ్యక్తని పుకుర్తిలో వివాహం చేసుకున్నాడని తల్లిదండ్రులు, భార్య, గ్రామస్థులు చెప్పిన సమాచారం మేరకు మృతుడికి మతిస్థిమితం లేదని తెలిపినట్లు ఆయన వివరించారు. గత నాలుగు రోజుల క్రితం ఇల్లు వదిలి వెళ్ళాడని కుటుంబ సభ్యులు పలు చోట్ల వెతికినా ప్రయోజనం లేకపోయిందని ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఇది గమనించిన కాపరులు సమాచారం అందించారని ఎస్.ఐ.తెలిపారు.

**నీటి స్టంపులో పడి బాలుడు మృతి :** మండలంలోని హిర్దేహాళ్ సమీపంలోని పైపుల పరిశ్రమలో గురువారం నీటి గుంతలో పడి కిరణ్‌కుమార్(3) మృతి చెందాడు. ఎస్.ఐ.రంగడుయాదవ్ వివరాల మేరకు మృతుడి తండ్రి ఆంజనేయులు పైపుల పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్నాడని తెలిపారు. పరిశ్రమలో ఆడుకుంటున్న బాలుడు ప్రమాద వశాత్తు గుంతలో పడడం జరిగిందన్నారు. ఆలస్యంగా చూకున్న కుటుంబ సభ్యులు హుటాహుటీన డి.హిరేహాళ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తరలించారని అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు చూసించారని ఆయన చెప్పారు. ఈ సంఘటనలతో పులకుర్తి, హిర్దేహాళ్ గ్రామాల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల రోధనలు పలువురిని కలిచివేశాయి.

## ప్రభుత్వం నిరంకుశ వైఖరి మానాలి

డి.హిరేహాళ్ జనవరి 4 ప్రభాతవార్త


ప్రభుత్వంకు వ్యతిరేకంగ నినాదాలు చేస్తున్న అంగన్వాడీలు

ప్రభుత్వం తన నిరంకుశ వైఖరి మాని తమ డిమాండ్ల పరిష్కారం వైపు దృష్టి సారించాలని ఐసిడీఎస్ ప్రాజక్టు అధ్యక్షులు గోవిందమ్మ, కార్యదర్శి అనురాధ ఆవేధన వ్యక్తం చేశారు. గురువారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన సమ్మె సిబిరంలో వారు సిఐటీయూ నాయకులు నాయకుల లోకేష్, మల్లికార్జున లతో కలసి మాట్లాడారు. ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ల పట్ల స్పందించక పోవడంతో గత 24 రోజులుగా తాము రోడ్డు మీద దీక్షలకు పూనామని ఇది పట్టని జగన్‌రెడ్డి ప్రభుత్వం బెదిరింపులకు దిగడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. తమ సమస్యలు పరిష్కరించకపోగా 5న శుక్రవారం విధుల్లోకి చేరకపోతే శాఖా పరమైన చర్యలు చేపడుతామని బెదరించడం తగదని వారు తెలిపారు. ప్రతిపక్ష నాయకుడిగా పాదయాత్రలో మీరు ఇచ్చిన హామీలనే మేము నెరవేర్చాలని అడుగుతున్నామని మా డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించేదాకా సమ్మె విరమించే ప్రశక్తే లేదని వారు ప్రభుత్వానికి హెచ్చరికలు జారీచేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రూప, రైతు సంఘం జిల్లా కమిటి గంగాధర, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## నేడు జగనన్న ఆరోగ్య సురక్ష

డి.హిరేహాళ్ జనవరి 4 ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష శుక్రవారం డి.హిరేహాళ్ మండలం హులికల్లు గ్రామంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ భాస్కర్‌బాబు తెలిపారు. గురువారం ఆయన మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పాలనాధికారి బలరాంరావు, ఈఓఆర్డీ నాగభూషణలతో కలసి ఆయన ఆరోగ్య సురక్ష వివరాలు చెప్పారు. ఈ ఆరోగ్య శిబిరంలో నిపుణుల వైద్యబృదం పాల్గొని పలు రకాలైన పరీక్షలు నిర్వహించి వ్యాధులను గుర్తించి తగన మందులు, మాత్రులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన సూచించారు. ఆయా గ్రామాల ప్రజలు ఈ ఆరోగ్య సురక్ష శిబిరంకు హజరై చికిత్సలు చేయించుకోని వ్యాధులకు తగిన చికిత్సలు పొంది ఆరోగ్యంగ ఉండాలని ఆయన కోరారు. ఈ శిబిరంకు సర్పంచిలు, మండల అధ్యక్షులు, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, వైద్యఆరోగ్య శాఖాధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు కార్యర్కమంలో పాల్గొని విజవంతం చేయాలని ఆయన చెప్పారు.

## కంచిసముద్రంలో బ్రహ్మచైతన్య ఆరాధనోత్సవం

లేపాక్షి, జనవరి 4 ప్రభాతవార్త


దీపోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం


ప్రత్యేక అలంకరణలో సద్గురుస్వామివారు

మండలంలోని కంచిసముద్రం గ్రామంలో వెలసిన శ్రీగోందావలి సద్గురు బ్రహ్మచైతన్య స్వామివారి 110వ ఆరాధన ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం శ్రీసద్గురు మందిరంలో ఏకాదశివార రుద్రాభిషేకం, గోమాతపూజ, సహస్రనామపూజ, తారకమంత్రజపం, నవగ్రహ జపం, సూర్య ప్రార్థన, అఖండ రామభజన, సుందరాకాండ పారాయణం నిర్వహించారు. సద్గురు మందిరము భక్తజనసందోహం మధ్య దీపోత్సవ కార్యక్రమం సద్గురు మండలి సభ్యులు నిర్వహించారు. రాత్రి సీతారాముల కళ్యాణం ఉత్సవాన్ని భక్తజనసందోహం మధ్యన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలు ఉపవాసదీక్షతో వివిధ రకాల పుష్పాలతో అలంకరించిన కలశాలను గ్రామంలోని వీధుల గుండా ఊరేగింపుగా తీసుకొచ్చి బ్రహ్మచైతన్యస్వామికి అర్పించారు. ఈ సందర్భంగా బ్రహ్మ చైతన్యస్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా మధ్యాహ్నం 12 గంటలకు, రాత్రి 8 గంటలకు మహామంగళహారతి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కంచిసముద్రం పెద్దలతో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## గర్భవతులకు రామానందన్ అన్నదానం

లేపాక్షి, జనవరి 4 ప్రభాతవార్త


భోజనం వడ్డిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి గురువారం ఆరోగ్య పరీక్షల కోసం వచ్చే గర్భవతులకు రామమణి జ్ఞాపకార్థం కుమారుడు సమాజసేవకుడు చోళసముద్రం కరణం రామానందన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఆయన తండ్రి విజయరావు ప్రారంభించారు. లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రతి గురువారం గర్భవతులు వైద్యపరీక్షలకు హాజరవుతారు. ఈ నేపథ్యంలో వారికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం ఉత్తమమైందని పలువురు పేర్కొన్నారు. గర్భవతులకు పౌష్టికాహారం అందచేయడం తమ అదృష్టమని విజయరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి వైస్ ఎంపిపి అంజనరెడ్డి, ఈడిగ శ్రీనివాసులు, వైస్‌సర్పంచు చంద్ర, ప్రసాద్, గలిబిపల్లి కాన్వెంట్ అంజి, వైద్యశాల డాక్టర్లు, సిబ్బంది, చోళసముద్రం రామానందన్ మిత్రబృందం, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలతో ప్రతి ఒక్కరికి లబ్ధి

హిందూపురం, జనవరి 4 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్‌రెడ్డి

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో దేశంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతోందని మిని స్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి అన్నారు. వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా గురువారం పట్టణంలోని శ్రీకంఠపురం ఝాన్సీలక్ష్మీబాయి మున్సిపల్ పాఠశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యమానికి ముఖ్యఅతిథిగా రమేష్‌రెడ్డితో పాటు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నలుమూలలకు చేరాలన్నదే ప్రధాని నరేంద్రమోడి లక్ష్యమని ఇందులో భాగంగానే పేదలకు ఇళ్లు, మహిళలకు ఉజ్వల పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు, ఆయుష్మాన్‌భారత్ ప్రధానమంత్రి గరీబ్‌కళ్యాణ్‌యోజన ద్వారా ఉచిత బియ్యం ప్రధానమంత్రి కిసాన్ యోజన ద్వారా రైతులకు అనేక పథకాలను అన్ని వర్గాలకు లబ్ధి చేకూరే విధంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు జరుగుతోందన్నారు. కేంద్ర పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ వెంకటరమణ, స్థానిక వార్డు కౌన్సిలర్ అంజలి, రమేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తులకు అన్నదానం

హిందూపురం, జనవరి 4 ప్రభాతవార్త


వెంకటస్వామిని సన్మానిస్తున్న దృశ్యం

పట్టణంలోని బెంగుళూరు రోడ్డులో వెలసిన శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వెంకటస్వామి, మాజీ మున్సిపల్‌చైర్మన్ అనిల్‌కుమార్‌లు పాల్గొని అయ్యప్ప భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కమిటీ సభ్యులు వెంకటస్వామిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## నీటి అవగాహనే రాయలసీమకు రక్ష పుస్తకావిష్కరణ

హిందూపురం, జనవరి 4 ప్రభాతవార్త



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

రాయలసీమ నీటి హక్కుల కోసం పోరాడుతున్న బొజ్జ దశరథ రామిరెడ్డి రచించిన నీటి అవగాహనే రాయలసీమకు రక్ష అనే పుస్తకాన్ని జలసాధన సమితి ఆధ్వర్యంలో గురువారం ఇందిరాపార్కులోని కల్లూరు సుబ్బారావు విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జలసాధన సమితి నాయకులు మాట్లాడుతూ శ్రీబాగ్ ఒడంబడికను అమలు చేయాలని హంద్రీనీవా కాలువలు వెడల్పు చేసి ఉమ్మడి జిల్లాలో 3,45,000 ఎకరాల ఆయకట్టుకు నీరు అందించాలని మడకశిర బ్రాంచ్ కెనాల్‌ను వెడల్పు చేసి 265 చెరువులను నీటితో నింపాలని చిలమత్తూరు, గోరంట్ల మండలాలకు హంద్రీనీవా కాలువ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు తమ పార్టీలపై ఒత్తిడి తెచిచ చెరువులకు నీరు అందించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, టిడిపి నాయకుడు అంబికా లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నాయకుడు బాలాజీమనోహర్, జలసాధన సమితి అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి, శ్రీనివాసులు, చిదంబరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నాడు - నేడు అక్రమాలపై చర్యలు తీసుకోండి

హిందూపురం టౌన్, జనవరి 4 ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న రవికుమార్ తదితరులు

లేపాక్షి మండలం చోళసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు – నేడు పనుల్లో అక్రమాలు జరిగాయని దీనిపై సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఎంఎస్ఆర్ విద్యార్థి సంఘం నాయకులు రవికుమార్ అన్నారు. గురువారం హిందూపురం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ పాఠశాలలో నాడు – నేడు పనుల ద్వారా దాదాపు 46 లక్షల నిధులను పక్కదారి పట్టించారని అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు టిసి జారీ చేసేందుకు ఒక్కొక్కరి నుండి 300 రూపాయలు వసూలు చేస్తున్నారని ఆదేవిధంగా మధ్యాహ్న భోజనం చాలా మంది విద్యార్థులకు అందడంలేదన్నారు. భోజనాన్ని తక్కువ మంది విద్యార్థులకు అందించి ఎక్కువ మందికి బిల్లులు పెట్టుకుంటున్నారని ఆరోపించారు. సదరు పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు మండలంలోని ఒక రాజకీయ నాయకుడి అండతో అక్రమాలకు పాల్పడిందని దీనిపై సంబంధించి ఆధారాలు సైతం మా వద్ద వున్నాయన్నారు. దీనిపై మండల విద్యాశాఖ అధికారి డివైఇఒ కానీ స్పందించడంలేదని సంబంధిత శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి నాడు – నేడు పనులపై పూర్తి విచారణ జరిపించి అక్రమాలకు పాల్పడిన ప్రధానోపాధ్యాయురాలిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పెన్షన్ పెంపు చారిత్రాత్మకం

హిందూపురం టౌన్, జనవరి 4 ప్రభాతవార్త

పాదయాత్రలో పెన్షన్ 3 వేలు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేసిన సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపిక అన్నారు. వైఎస్ఆర్ పెన్షన్ కానుక వారోత్సవాల్లో భాగంగా గురువారం హిందూపురం రూరల్ కిరికెర పంచాయతీ వీవర్స్‌కాలనీలో పెన్షన్ కానుక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దీపిక మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నూతన సంవత్సరం కానుకగా 3 వేల రూపాయల పెన్షన్ పెంపు కార్యక్రమం చేశారని ప్రతి ఇంటికి వైఎస్ఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయని గత ప్రభుత్వాలు పెన్షన్ అతి తక్కువ వుండేదని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే ప్రతి ఏడాది పెన్షన్ పెంపు కార్యక్రమం నిర్వహిస్తున్నారని దీని ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అక్కచెల్లెమ్మలకు అన్నలకు అందరికి ఎంతో లబ్ధి చేకూరుతోందన్నారు. అనంతరం లబ్దిదారులకు దీపిక చేతుల మీదుగా పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నరేంద్ర, జెడ్‌పిటిసి నాగభూషణ్, మండల కన్వీనర్ రాము, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


పెన్షన్ కానుక చెక్కు అందచేస్తున్న దీపిక

03ATP04_03ATP04.qxd 04-01-2024 PM 11:15 Page 1



మొదటిపేజీ తరువాయి...

## తొలితరం సాగునీటి ప్రాజెక్టుల పోరాట యోధుడు అనంత



తండ్రి అనంత వెంకటరెడ్డితో తనయుడు అనంత వెంకటరామిరెడ్డి (ఫైల్‌ఫోటో)

సాగునీటి రంగం సాధనకై అనంత వెంకటరెడ్డి చేసిన కృషికి గుర్తింపుగా జిల్లాలో హంద్రీనీవా సాగునీటి ప్రాజెక్టుకు అనంత వెంకటరెడ్డి హంద్రీనీవా సుజల స్రవంతి పథకంగా పేరుపెట్టి చిరస్థాయిగా ఆయన పేరును జిల్లా ప్రజల మదిలో నిలిచేలా గుర్తింపును అందించారు. దివంగత నేత అనంత వెంకటరెడ్డి 24వ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం జరుగుతున్న నేపథ్యంలో ఆయన సేవనలు గుర్తు చేసుకుంటూ.. విలువలు విశ్వసనీయతలు తన రాజకీయ జీవితంలో చివరి వరకు కొనసాగించి దివంగత నేత అనంత వెంకటరెడ్డి నేటి తరం నేతలకు స్ఫూర్తి ప్రధాతగా నిలుస్తున్నారు. జిల్లా రాజకీయాలలో స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, ఎంపిగా సేవలు అందించిన ఏకైక నాయకుడు అనంత వెంకటరెడ్డి మాత్రమే కావడం విశేషం. అనంతపురం జిల్లా రాజకీయాలలో, జిల్లా అభివృద్ధిలో, సాగునీటి సాధనలో దివంగత నేత అనంత వెంకటరెడ్డి స్థానం చిరస్మరణీయంగా నిలుస్తోంది. అనంత వెంకటరెడ్డి 1921 జులై 1న అనంతపురం జిల్లాలో జన్మించారు. గుంటూరులోని సింధూకళాశాలలో బిఎ చదివి, కర్ణాటక రాష్ట్రంలోని బల్గాంలో న్యాయ విద్య అభ్యసించారు. విద్యార్థి దశలోనే క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని స్వాతంత్ర్య సమరయోధునిగా సేవలు అందించారు. అనంతరం అనంతపురం నగరంలో న్యాయ వృత్తిని ప్రారంభించి 35 సంవత్సరాల పాటు న్యాయవాదిగా సేవలు అందించి పబ్లిక్‌ప్రాసిక్యూటర్‌గా కూడా పనిచేశారు. విద్యార్థి దశలో క్రీడల్లో సైతం రాణించి అనేక పథకాలు సాధించారు. భారతజాతీయ కాంగ్రెస్‌లో క్రియాశీలకంగా వ్యవహరించి జిల్లా కాంగ్రెస్ కమిటీలో పలు పదవులు చేపట్టి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా సైతం పనిచేశారు. ప్రత్యేక ఎన్నికల ద్వారా ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యే, ఎంపిగా సైతం ఎన్నికై చట్ట సభల్లో అనంత గొంతుకలు వినిపించారు. పార్లమెంట్ సభ్యునిగా పనిచేసిన సమయంలో తొలిసారిగా అనంతపురం జిల్లా కరువుపై పార్లమెంట్‌లో గళం విప్పి కరువు నివారణ చర్యల ఆవస్యకతను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. అనంత వెంకటరెడ్డి కృషి ఫలితంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 6 జిల్లాల్లో దుర్భిక్షప్రాంతం అభివృద్ధి పథకం ఎడారి అభివృద్ధి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేసింది. అదే విధంగా కరువు నివారణ శాశ్విత పరిష్కారం కోసం అధ్యాయనం చేసేందుకు పార్లమెంట్ సభ్యునిగా జిల్లాలోని పాత్రికేయులను రాజస్థాన్‌లోని జై సల్మేర్ ప్రాంతానికి తీసుకెళ్లి అక్కడ పరిస్థితులను పరిశీలించారు. అంతేకాకుండా తాగునీటి ప్రాజెక్టుల సాధనతోనే అనంతపురం జిల్లా కరువు నివారణ సాధ్యం అవుతుందని భావించి సాగునీటి ప్రాజెక్టుల సాధన కోసం పోరాటం చేసిన తొలి తరం నేతగా అనంత వెంకటరెడ్డి గుర్తింపు పొందారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జలయజ్ఞం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కృష్ణాజలాలను అందించే హంద్రీనీవా సుజల స్రవంతి పథకానికి అనంత వెంకటరెడ్డి హంద్రీనీవా సులజ స్రవంతి పథకంగా నామకరణం చేశారు. అయితే మహానేత వైఎస్ఆర్ మరణానంతరం అధికారంలోకి వచ్చిన తెలుగు దేశం హంద్రీనీవా ప్రాజెక్టుకు అనంత వెంకటరెడ్డి పేరు తొలగించగా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే తిరిగి అనంత వెంకటరెడ్డి హంద్రీనీవా ప్రాజెక్టుగా పునరుద్దరించారు. అనంత వెంకటరెడ్డి రాజకీయ వారసునిగానే కాకుండా తండ్రి విలువలను కూడా వారసత్వంగా తీసుకుంటూ తనయులు అనంత వెంకటరామిరెడ్డి తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ పలు పర్యయాలు పార్లమెంట్ సభ్యునిగా, ప్రస్తుతం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. పార్లమెంట్ సభ్యునిగా అనంత వెంకటరామిరెడ్డి అనంతపురం పార్లమెంట్‌లో చేసిన అభివృద్ధితోపాటు నేడు అర్బన్ ఎమ్మెల్యేగా నాలుగేళ్ల ఏడు నెలలు పాలనలోనే అనంతపురం నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నారు. అనంతపురం నగర అభివృద్ధిలో భాగంగా బళ్లారి బైపాస్ నుంచి పంగల్‌రోడ్డు వరకు తన ఎమ్మెల్యే పాలనలోనే పనులు ప్రారంభించి రెండేళ్ల గడువులోనే పనులను కూడా పూర్తి చేయించిన ఘనతను అనంత వెంకటరామిరెడ్డి సాధించారు. ఆ పనులలో భాగంగా పిటిసి ప్లైఓవర్‌ను నాలుగు వరుసల ప్లైఓవర్‌గా తీర్చిదిద్ది నగర ప్రజల ట్రాఫిక్ ఇక్కట్లను తొలగించారు. అనంతపురం నగర చరిత్రలోనే గతంలో ఎన్నడూ లేని రీతిలో రూ.800 కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టి అనంత నగరాన్ని అభివృద్ధికి కేరాఫ్‌గా మార్చివేసి తండ్రికి తగ్గ తనయుడుగా ప్రజా మన్ననలను పొందుతున్నారు. అనంత వెంకటరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుటనున్న అనంత వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం రోటరీ పురం వద్ద ఉన్న ఘాట్ వద్ద నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ఆయన తనయులైన అనంత వెంకటరామిరెడ్డి, అనంత సుబ్బారెడ్డి, అనంత చంద్రారెడ్డిలు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేపట్టారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున అనంత కుటుంబీకులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు, పార్టీలకు అతీతంగా ప్రజలు హాజరు కానుండటంతో అందుకు తగ్గ ఏర్పాట్లను వారు చేపడుతున్నారు.

## అవ్వతాతలకు రూ.3వేలు పెన్షన్ కానుక

- ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి



లబ్దిదారులకు కొత్త పెన్షన్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి

**తనకల్లు, జనవరి 4, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు పెంచిన వైఎస్సార్ పెన్షన్ కానుకను కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి లబ్దిదారులకు గురువారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అవ్వ తాతలకు, వికలాంగులకు, వితంతువులకు అందజేస్తున్న వైఎస్సార్ పెన్షన్ కానుకను ఇకపై రూ. 3వేలు అందజేస్తున్నామన్నారు. తాను చెప్పినది చెప్పినట్టుగా రూ. 250 రూపాయలను పెంచుతూ నేటి నుండి రూ. 3వేలు రూపాయలు పెన్షన్‌ను రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఒకనాడు పెన్షన్ అందుకోవాలంటే రోజుల తరబడి పంచాయతీ కార్యాలయం నందు ఎదురుచూసే పరిస్థితి ఉండేదన్నారు. తెలుగుదేశం పార్టీ చంద్రబాబునాయుడు ఏర్పాటు చేసిన జన్మభూమి కమిటీ ఎవరిని నిర్ణయిస్తే వారికే పెన్షన్ అందించేవారన్నారు. మరి ఈనాడు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ కూడా పెన్షన్ అందజేయడం జరుగుతున్నదన్నారు. కేవలం పెన్షన్ ఒక్కటే కాకుండా జగనన్న చేపట్టిన ప్రతి సంక్షేమ కార్యక్రమాలు కూడా ప్రజల చెంతకి తీసుకురావడం జరుగుతుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు పెద్దఎత్తున అందజేస్తున్న జనమందరి తరుపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూధన్‌రెడ్డి, శీనప్పనాయుడు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ రాందేశాయిరెడ్డి, ఎంశేఖర్‌రెడ్డి, కొండా మల్లికార్జున, చిదానంద రెడ్డి, పోలం సిద్దారెడ్డి, సర్పంచ్ నాగేంద్ర, సరస్వతమ్మ, సర్పంచ్ కోటపల్లి సర్పంచ్ మునేనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ పెన్షన్ పెంపు కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిదులు




పెన్షన్ అందజేస్తున్న మండల ప్రజాప్రతినిదులు

**బుక్కరాయసముద్రం జనవరి 4 ప్రభాతవార్త**

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని మండల ప్రజాప్రరిషత్ కార్యలయంలో గురువారం వై.యస్.ఆర్. పెన్షన్ పెంపు రూ,2750 నుండి 3000లకు పెంచిన సందర్బంగ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅథితులుగా ఎంపీపీ సునీత,జడ్పిటీసీ నీలం భాస్కర్,వైస్‌ఎంపీపీ2 సాకేలక్ష్మినారాయణ, సర్పంచు పార్వతి హాజరైనారు.ముందుగా హాజరైనటువంటి పెన్షన్ లబ్దిదారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి లేఖతోపాటు పెన్షన్‌ను అందజేశారు. పంచాయితీ పరిదిలోని సచివాలయం 4, పరిదిలోని ఇందిరాగాంధీనగర్‌లో నివాసం ఉంటున్న బండారు రామక్క కిడ్నీలు చెడిపోయి అనారోగ్యంతో బాధపడుతుండడంతో డయాలసిస్ పెన్షన్ కింద రూ.10,000లను గ్రామ సర్పంచు పార్వతి చేతులమీదుగా అందజేశారు. బుక్కరాయసముద్రం మండల పరిదిలోని పి. కొత్తపల్లి గ్రామంలో పెన్షన్ రూ,2750 నుండి 3000లకు పెంచడంతో లబ్దిదారులు,వైసీపీ నాయకులు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. మండలంలోని గ్రామ సచివాలయం పరిదిలో పెన్షన్లను పంపిణీచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అదికారి శ్రీదేవి,పరిపాలనాధికారి శ్రీవాణి, సచివాలయం 4 వెల్ఫేర్ అసిసెంట్ రమణచౌదరి,వార్డుమెంబర్ కుళ్ళాయప్ప, వాలంటీరు,శివా,చేనేత జిల్లా విభాగ ప్రధానకార్యదర్శి నిమ్మలభాస్కరు, వైసిపినాయకులు బి.భాస్కర్‌రెడ్డి, జి.భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు, శంకర్‌రెడ్డి, లింగారెడ్డి, వాలంటీరు వివేకానందరెడ్డి, ఆదినారాయణ, తరుణ్‌రెడ్డి తదితిరులు పాల్గొన్నారు.

## 16వ రోజుకు చేరిన సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె



విజయవాడకు బయల్దేరి వెళ్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, జనవరి 4 ప్రభాతవార్త**

సమగ్ర శిక్ష ఉద్యోగులు జిల్లా జేఏసి ఛైర్మన్ విజయ్ ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ సమస్యలు పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఛలో విజయవాడకు బయల్దేరారు. ఉద్యోగులందరిని రెగ్యుల్ చయోలని, ఎమ్మార్సి సిబ్బంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎంఐ కోఆర్డినేటర్లు, మండల అకౌంటెంట్లు, సిఆర్‌పిలు, పార్ట్ టైం ఇన్స్‌పెక్టర్లు, మెసెంజర్లు, కెజిబివి టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, డిపిఓ సిబ్బంది సైట్ ఇంజినీర్లు, తదితర విభాగాల ఉద్యోగులు, ఉద్యోగ సంఘ నాయకులు పెద్ద ఎత్తున విజయవాడకు బయల్దేరి వెళ్లారు. జిల్లా జేఏసి నాయకులు శేషు, రమణ, రాజు, ప్రభాకర్ రామ్మోహన్, భాస్కర్, మూర్తి, ఆంజినేయులు, నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## వినూత్నంగా అంగన్‌వాడీల నిరసన



ఉరివేసుకున్నట్లు నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ ఉద్యోగులు

**శింగనమల, జనవరి 4 ప్రభాతవార్త**

గత 24 రోజులుగా మండల కేంద్రంలో తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన దీక్ష చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులు గురువారం వినూత్నంగా తమ సమస్యలను పరిష్కరించాలని ఉరివేసుకుంటున్నట్లు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మినిమం టైం స్కేల్ అమలు చేయాలని, తమ సమస్యలన్నింటినీ పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉద్యోగుల సంఘం నాయకులు రమణమ్మ, ప్రమీళ, భారతి, అంగన్‌వాడీ ఉద్యోగులు, హెల్పర్లు పాల్గొన్నారు.

## పండుగలా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం

**అనంతపురం రూరల్,జనవరి04ప్రభాతవార్త:**



నూతన పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఎంపిటిసి గౌస్.

అనంత రూరల్ మండలంలో పండుగలా నూతనంగా పెంచిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాచానపల్లి పంచాయితీ ఎంపిటిసి 2 గౌస్,సచివాలయ కన్వీనర్ రామాంజినేయులు తెలిపారు. గురువారం పంచాయితీలో వారు నూతనంగా పెంచిన రూ.3 వేల పెన్షన్ల అమౌంట్‌ను పెన్షన్ దారులకు వలంటర్లీలతో కలసి పంపిణీ చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవ్వతాతలకు, అక్కచెల్లెమ్మలకు,వికలాగులకు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లను రూ.3 వేలకు పెంచి మాట తప్పని మడమతిప్పని నాయకుడుగా నిలిశారన్నారు.

## బళ్లారిలో ఆకట్టుకున్న సిరిధాన్యాల జాగృతి

**బళ్లారి, జనవరి04, ప్రభాతవార్త**

అంతర్జాతీయ సిరి ధాన్యాలు సేంద్రీయ మేళా-2024 పురస్కరించుకుని జిల్లా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నగరంలో సిరిధాన్యాల నడక జాగృతి జాతాను జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా పచ్చజెండా ఊపి ప్రారంభించారు. సిరిధాన్యాలు ఉపయోగంతో పౌష్టికాహారం పొందినట్లవుతుంది. ఉత్తమ ఆరోగ్యం అలవడుతుంది. సిరిధాన్యాల ఉపయోగం పట్ల సార్వజనికుల్లో హెచ్చుగా ప్రచారం జరగాలన్నారు. సిరి ధాన్యాలు తిన్నవారు సిరివంతులవుతారు అన్న స్లోగన్‌లతో ప్లకార్డులు చేతబట్టి సుమారు 300 మంది నగరంలో ప్రముక రోడ్లపై నడుస్తూ నినాదాలు చేస్తూ చేసిన అవగాహన ప్రదర్శన చపరులను ఆకట్టుకుంది. అనంతరం వారంతా తిరిగి డి.సి. కార్యాలయం చేసుకున్నారు. ఈ సందర్భంలో అందరికీ సిరిధాన్యాలతో చేసిన అల్పాహారం సిద్ధమైంది. సేమియా పాయసం, సేమియా ఉప్మా, కొర్రలతో చేసిన బాత్‌ను సేవించారు. డి.సి.ప్రశాంత్‌కుమార్‌తో పాటు జెడ్పి సీఈఓ రాహుల్‌శరణప్ప, ఏడీసీ మహమ్మద్‌జుబేరా, ఎ.సి.మేమంత్‌కుమార్, జిల్లా వ్యవసాయశాఖ జెడీ మల్లికార్జున, వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది, విద్యార్థులతో కలిసి ఉపహారం సేవించి సిరిధాన్యాల వంటల రుచి చూశారు.

## ఘనంగా యూత్ కన్వీనర్ కుమ్మర శ్రీనివాసులు జన్మదిన వేడుకలు



ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులతో కలసి కేక్ కట్ చేస్తున్న కుమ్మర శ్రీనివాసులు

**అనంతపురం రూరల్,జనవరి04ప్రభాతవార్త:**

అనంత రూరల్ మండలం యూత్ కన్వీనర్ కుమ్మర శ్రీనివాసులు జన్మదిన వేడుకలు రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వైకాపా నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. గురువారం కుమ్మర శ్రీనివాసులు జన్మదిన వేడుకలను రూరల్ మండలం ఆకుతోటపల్లిలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఎంపిపి,వైఎస్ ఎంపిపి,జెడ్పటిసి,సర్పంచ్, ఎంపిటిసిలుకెపి. సోమశేఖర్‌రెడ్డి,సునీల్‌దత్తారెడ్డి, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంత రూరల్ మండల యూత్ కన్వీనర్ కుమ్మర శ్రీనివాసులు జన్మదిన వేడుకలు ప్రజా ప్రతినిధులు, మండల వైకాపా నాయకుల మధ్య ఘనంగా నిర్వహిస్తుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కుమ్మర శ్రీనివాసులు నిండునూరేళ్లు ఆరోగ్యంగాను,కుటుంబ సభ్యులతో సంతోషమంగా జీవించాలని ఆ దేవుని కోరుకోవడం జరుగుతుందన్నారు.

## ఏపిటిఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



క్యాలెండర్లను, డైరీలను విడుదల చేస్తున్న దృశ్యం

**కూడేరు, జనవరి 4 ప్రభాతవార్త**

స్థానిక మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ఆవరణంలో ఏపిటిఎఫ్ ఉపాధ్యాయుల యూనియన్ సంఘం ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు, చంద్రశేఖర్, సాయికృష్ణ పాల్గొని 2024 నూతన క్యాలెండర్‌ను, డైరీలను విడుదల చేశారు. ఈసందర్భంగా ఏపిటిఎఫ్ యూనియన్‌సంఘం గౌరవాధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, మండల అధ్యక్షులు సీతారామారావు, ప్రధాన కార్యదర్శి అడవిరాజు, అధ్యక్షతన చేయడం జరిగింది. కూడేరు మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ఏపిటిఎఫ్ ఉపాధ్యాయులు యూనియన్ సభ్యులు గురువారం సాయంత్రం క్యాలెండర్‌ను, డైరీని విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎప్ జిల్లా సభ్యులు శైలజ, ఆనంద నాయక్, పారిజాతకుమారి, ఓబులేసు, కూడేరు మండల కమిటీ సభ్యులు శ్రీరాములు నాయక్, రమణప్రసాద్, శాంతి వాణి, ఆర్.భారతి, రాధిక, ఉమా సుమలత, కె.భారతి, మానస దేవి, టి.ఉమాభారతి, మల్లయ్య, లలితమ్మ, శారద తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



కరపత్రాలను విడుదల చేస్తున్న దృశ్యం

**నార్పల రూరల్, జనవరి 4 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఈ నెల 8,9,10 తేదీల్లో రాజమహేంద్రవరం నిర్వహించే 18వ రాష్ట్రమహాసభలను జయప్రదం చేయాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్పయాదవ్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి కరపత్రాలను గురువారం మండల కేంద్రంలోని గాంధీసర్కిల్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న కరువు సమస్యలపై ఖరీఫ్, రబీలో నష్టపోతున్న రైతుల పరిస్థితులపై సాగునీటి ప్రాజెక్టుల నిర్వీర్యంపై, రైతు వ్యతిరేక విద్యుత్ సంస ్కరణపై అనేక అంశాలపై మూడు రోజుల పాటు చర్చలు జరుగుతాయన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కొరకు అనేకమైన తీర్మానాలు ఆమోదించడం జరుగు తుందన్నారు. ఈ మహాసభలకు జిల్లా నుండి పెద్దఎత్తున రైతులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు లలితమ్మ, సిపిఐ మండల కార్యదర్శి గంగాధర, రైతు సంఘం మండల అధ్యక్షులు జోసెఫ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రమేష్, సుధాకర్, నాగరాజు, మల్లికార్జున, నారాయణప్ప, శ్రీదేవి, నాగేంద్రమ్మ, రామలక్ష్మి, తిరుపాలమ్మ, మంజుల, శారద, సరోజ, వెంకటలక్ష్మి, రాజీ, వరలక్ష్మి, పెద్దక్క, అంజినమ్మ, రైతులు పాల్గొన్నారు.

## రాచానపల్లిలో నూతన పెన్షన్లు పంపిణీ

**అనంతపురం రూరల్,జనవరి04ప్రభాతవార్త:**



నూతన పెన్షన్లు పంపిణీ చేస్తున్న వై.రామకృష్ణారెడ్డి.

అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీలో గురు వారం వైకాపా నాయకుడు వై.రామకృష్ణారెడ్డి నూతనంగా పెంచిన రూ.3 వేల పెన్షన్లను పెన్షన్‌దారులకు వలంటర్లీలతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవ్వతాతలకు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లను రూ.3 వేలకు పెంచి మాట తప్పని మడమతిప్పని నాయకుడుగా నిలిశారన్నారు.

## ఎస్ఎస్ఏ సిబ్బంది సమ్మెపట్ల ఎస్పిడి వైఖరిని ఖండిస్తున్నాం

- ఏపిటిఎఫ్ నేతలు

**అనంతపురం న్యూటౌన్, జనవరి 4 ప్రభాతవార్త**

ఏపిటిఎఫ్ సమగ్ర శిక్ష అభియాన్ సిబ్బంది గత ఆరు నెలలుగా జీతాలు లేకుండా ఆర్థిక ఇబ్బందులతో సతమతవుతూ ఎన్నిసార్లు ప్రాతినిధ్యం వహించినప్పటికీ ఏ మాత్రం స్పందన లేకుండా దిక్కుతోచని పరిస్థితులలో సంఘటితమై తమకు రావాల్సి న న్యాయమైన జీతాల కోసం శాంతియుతంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టి భారీ స్పందనతో విజయవంతం చేస్తున్న తరుణంలో సమగ్ర శిక్ష అభియాన్ ఎస్పిడి ఉద్యమాల మీద సంఘాల బాధ్యత ఏమాత్రం అవగాహన లేకుండా సమ్మెలో ఉన్న ఎస్ఎస్ఏ సిబ్బందిని అందరినీ సస్పెండ్ చేస్తాననడం కేసు ఏమైనా వస్తే నేను చూసుకుంటాను అనడం అతని యొక్క కఠిన నిర్లక్ష్య వైఖరికి తార్కానమని ఇలాంటి ఉద్యమాల మీద ఉక్కుపాదం మోపాలని చూస్తే ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ చూసుకో ఊరికే ఉండదని రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు, రాష్ట్ర పూర్వాధ్యక్షులు రఘురాంరెడ్డి, గౌరవాధ్యక్షులు డి.ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్, సబ్ కమిటీ సభ్యులు దేశాయి నాగరాజు, డేనియల్ బొమ్మయ్య మోహన్‌రెడ్డి, సతీష్‌కుమార్, గాయత్రిదేవి, రాష్ట్ర కౌన్సి లర్లు జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు సీనియర్ నాయకులు జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు జిల్లా కౌన్సి లర్లు తీవ్రంగా హెచ్చరించారు.

## నూతన క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



డిటిఎఫ్-2024 క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డిఇఓ

**అనంతపురం న్యూటౌన్, జనవరి 4 ప్రభాతవార్త**

డెమోక్రటీ టీచర్స్ ఫెడరేషన్ 2024 సంవత్సరం నూతన డెరీ, క్యాలెండర్‌లను డిఇఓ కార్యాలయంలో డిఇఓ నాగరాజు చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ.. 10వ తరగతి సి, డి గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ద వహించాలని ఉత్తమ ఫలితాలు సాధజంచేలా, పిల్లల ఉన్నత భవిష్యత్‌కు ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జార్జ్ జిల్లా అధ్యక్షురాలు మంజుల సెక్రెటరీ జనరల్ బి.పురుషోత్తం కార్యవర్గ సభ్యులు కాశమ్మ, సరోజిని, సుజాత, దవలత్‌ఖాన్, మునిస్వామి, తేజరాగిణి పాల్గొన్నారు.

## రాయలసీమ సింహగర్జన విజయవంతం చేద్దాం

**శింగనమల, జనవరి 4 ప్రభాతవార్త**



వాల్‌పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రుద్రం పేట బైపాస్ సర్కిల్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈ నెల 10వ తేది బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహిస్తున్న రాయలసీమ సింహ గర్జనను విజయవంతం చేద్దామని బిసివై పార్టీ రాష్ట్రనాయకులు ఎస్‌కె ఓబులేసు యాదవ్ పిలుపునిచా ్చరు. గురువారం మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయం వద్ద బహిరంగ సభకు సంబంధించి వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆంధ్ర ప్రదేశ్‌ప్రగతి కోసం భవిష్యత్తు కోసం అభివృద్ధి కోసం రైతు సంక్షేమం కోసం, రాజకీయ ప్రక్షాళనలో భాగంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములై ఈ రాయలసీమ సింహ గర్జన సభకు ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున తరలి వచ్చి సభను విజయవంతం చేద్దామని పేర్కొన్నారు.

## భాస్కర్ ఫెర్టిలైజర్స్ ఆకస్మిక తనిఖీ

**శింగనమల, జనవరి 4 ప్రభాతవార్త**



ఎరువులు తయారీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని లోలూరు క్రాస్ వద్ద ఉన్న భాస్కర్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్‌ను గురువారం జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం.రవి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎరువుల తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం మార్కెటింగ్ లైసెన్స్, స్టాక్ రిజిస్ట్రార్లను ఇతర రికార్డులను గోడౌన్‌లను తనిఖీ చేశారు. అనంతరం ల్యాబోరేటరీని పరిశీలించి ఎరువుల తయారీ కేంద్ర నిర్వాహకులతో మాట్లాడుతూ.. తయారీ చేసే ప్రతి ఎరువు వివరాలను ఎప్పటికప్పుడు ఉన ్నతాధికారులకు తెలియజేయాలని ఆదేశించారు. ఎస్ఎస్‌పి 51 టన్నులు 25, 22/0/11 ఎరువు 93 మెట్రిక్ టన్నులు ఉన్నట్లు మేనేజర్ శ్రీకాంత్ తనిఖీ అధికారులకు తెలియజేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అన్వేష్‌కు పాల్గొన్నారు.

## డాక్టర్ పద్మజకు ఆత్మీయ స్వాగతం



డిప్యూటీ కమిషనర్‌కు పూల బొకేను అందిస్తున్న దృశ్యం

**శింగనమల, జనవరి 4 ప్రభాతవార్త**

డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ డిప్యూటీ కమిషనర్, జగనన్న ఆరోగ్య సురక్ష ఉమ్మడి జిల్లా కార్యక్రమ అధికారి డాక్టర్ పద్మజ జిల్లాకు విచ్చేసిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వ వైద్యుల అసోషియేషన్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ రమణనాయక్ ఆమెను శాలువాతో సత్కరించి పూల బొకేను అందజేసి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ ఈబిదేవి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, డిఐఓ డాక్టర్ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నంపల్లికి చేరిన అయోధ్య అక్షింతలు

**అనంతపురం రూరల్, జనవరి 04 ప్రభాతవార్త:**



అయోధ్య అక్షింతలు మోసుకువెళ్లున్న భక్తులు

అయోధ్య రామాలయం జనవరి 22న ప్రారంభించుడంతో దేశంలోని అన్నీ గ్రామాలకు అయోధ్య అక్షింతలు పంపడం జరుగుతుంది అందులో భాగంగా అనంత రూరల్ మండలంలోని చిన్నంపల్లి గ్రామంకు చేరడంతో వాటీని భక్తులు గ్రామ పెద్దలతో కలసి సర్పంచ్ శివశంకర్ అయోధ్య అక్షింతలు తీసుకవెళ్లి గ్రామంలో ఊరేగించి గ్రామంలోని ఇంటింటికి పంచిపెట్టారు.

## పైలేరియా నిర్ధారణ కోసం రక్తపూతల సేకరణ



రక్త నమూనాలను సేకరిస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్,జనవరి04ప్రభాతవార్త:**

అనంతపురం గ్రామీణ మండలం కురుగుంట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, అక్కంపల్లి సచివాలయం పరిధిలోని ఎన్.ఆర్.కాలనీ నందు అనంతపురం మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ మద్దయ్య ఆధ్వర్యంలో బోధకాలు (పైలేరియా) నిర్ధారణ కొరకు రక్తపూతల సేకరణ కార్యక్రమం జరిగింది. కాలనీలో 20 సంవత్సరాలు పైబడిన దాదాపు 305 మంది నుండి రక్తపూతలు సేకరించి వ్యాధి నిర్ధారణ కొరకు ల్యాబ్‌కు పంపడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని అక్కంపల్లి గ్రామ సర్పంచు పుష్పవతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కురుగుంట పిహెచ్‌సి ఆరోగ్య విస్తరణ అధికారి రవీంద్రారెడ్డి, సూపర్‌వైజర్ ప్రభాకర్‌రెడ్డి, మలేరియా సబ్ యూనిట్ సూపర్‌వైజర్ నూర్‌బాష, శ్రీధర్‌మూర్తి, ఎంఎల్‌పిహెచ్‌లు,ఏఎన్‌ఎంలు, ఎంపిహెచ్‌లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

04ATP13_04ATP13.qxd 04-01-2024 PM 11:03 Page 1



# అభివృద్ధి, సంక్షేమమే సిఎం జగన్ ఆశయం

## -పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి




నూతన పెన్షన్ అందచేస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి , మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

**అమడగూరు, జనవరి 4 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వరి కళ్యాణమండపంలో గురువారం పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి వృద్ధులు, వికలాంగులకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెన్షన్ 3 వేల రూపాయలు అందించే విధంగా చర్యలుచేపట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. లబ్దిదారుల ఇంటి వద్దకే వాలంటీర్లు వచ్చి పెన్షన్లు పంపిణీ చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపికి ఓటు వేసి మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలన్నారు. నాయకులు, కార్యకర్తలు కష్టపడి పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలన్నారు. వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ గెలుపుకు పాటుపడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి దేశాయి భారతి, ఎంపిపి గజ్జల ప్రసాద్‌రెడ్డి, జెడ్‌పిటిసి కవిత శంకర్‌రెడ్డి, కన్వీనర్ సూరిరెడ్డి, హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ శేషరెడ్డి, రాష్ట్ర వడ్డెర్ల కార్పోరేషన్ డైరెక్టర్ ఉమారాజు, రాష్ట్ర బట్రాజుల కార్పోరేషన్ డైరెక్టర్ మధుసూదన్‌రాజు, తహశీల్దార్ వెంటకరెడ్డి, ఎంపిడిఒ మునెప్ప, మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ నక్కల చెన్నప్ప, ఆర్ఐ ఈశ్వరయ్య, సహకార బ్యాంకు అధ్యక్షులు బొమ్మిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, బొట్టుస్వామి, ఐకెపి ఎపిఎం గోపాల్, జయప్ప, సచివాలయం కన్వీనర్లు హరినాథ్‌రెడ్డి, దొడ్డప్ప, సర్పంచులు షబ్బీర్, శ్రీధర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, లక్ష్మీనరసింహ, సరస్వతి, శంకర్, ఆదినారాయణ, ఎంపిటిసిలు పెద్దప్పయ్య, శ్రీరాములు, నారాయణ, లక్ష్మీపతి, నాగరాజు, సూర్యనారాయణరెడ్డి, డీలర్లు ఉత్తప్ప, ఆది, రాజారెడ్డి, సుధాకర్, రాజు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శుభ్రత కోసం ఎమ్మెల్యే కేతిరెడ్డి ముందడుగు

## - సొంత ఖర్చుతో 50 ట్రాక్టర్లు, 100 మంది తాత్కాలిక కూలీల ఏర్పాటు




చెత్తను ఎత్తుతున్న దృశ్యం, చెత్త వున్న ప్రదేశాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

**తాడిపత్రిఅర్బన్, జనవరి 4 ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె నేపథ్యంలో తాడిపత్రిలో చెత్త నిల్వలు పేరుకపోయాయి. వార్డులో పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి ప్రజలు సమస్య విన్నవించారు. చెత్త నిల్వలతో దోమలు వ్యాప్తి చెంది రోగాల బెడద ఎక్కువగా వుండడంతో స్పందించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సొంత ఖర్చుతో వంద మంది తాత్కాలిక కూలీలను, 50 ట్రాక్టర్లను ఏర్పాటు చేయించి ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు తాను వ్యతిరేకం కాదని తనను గెలిపించిన ప్రజలు రోగాల బారిన పడకుండా కాపాడాలని చిన్న పిల్లలను దోమలబారి నుండి కాపాడాలని ప్రజలు తన దృష్టికి తీసుకరావడంతో వారికి న్యాయం చేసే దిశగా ఈ కార్యక్రమం చేపట్టామని ఆయన తెలియచేశారు.

# అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె ఉద్రిక్తం చేస్తాం

## - టిడిపి సీనియర్ నేత పిజెఆర్



అంగన్‌వాడీ వర్కర్లకు సంఘీభావం తెలియజేస్తున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి

**అనంతపురం, జనవరి 4 ప్రభాతవార్త బ్యూరో**

అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె ఉధృతం చేస్తామని గుంతకల్లు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీసీనియర్‌నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. పామిడి మండలం బస్టాండ్ ఆవరణంలో అంగన్‌వాడీ వర్కర్లు సమస్యలు పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేస్తున్న వారితో కలిసి సంగీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా పెరుమాళ్ల జీవానందరెడ్డి మాట్లాడుతూ.. అంగన్వాడీ వర్కర్ల సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీ వర్కర్ల సమస్య వినపడలేదా కనపడలేదా అని ఎద్దేవా చేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఇసుక లిక్కర్ భూ దందాలు మీద ఉన్న శ్రద్ద అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలు తీర్చడంలో ఎందుకు లేదన్నారు. గత 24 రోజుల నుంచి సమ్మె చేస్తుంటే ప్రస్తుత ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి చిత్తశుద్ధి లేకుండా అంగన్‌వాడీ కేంద్రంలో పని చేస్తున్న వారి ఆకలిమంటలను చూస్తూ ఆనందిస్తూ ఇంతవరకు వాళ్లకోసం ఒక ప్రకటన కూడా చేయకుండా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో చర్చలు జరపకుండా ప్రేక్షక పాత్ర వహిస్తుండడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగున్నర సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ పరిష్కరించకపోగా అంగన్‌వాడీ వర్కర్లను అక్రమ అరెస్టులు చేయడం పిరికిపంద చర్య అని అన్నారు. ఇప్పటికైనా అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మె ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, పిజెఆర్ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో పాదయాత్ర ప్రారంభించిన పరిటాల శ్రీరామ్



పాదయాత్ర నిర్వహిస్తున్న పరిటాల శ్రీరామ్

**మొదటిపేజీతరువాయి...** ఒక మేనిఫెస్టో ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు శ్రీరామ్ పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఇవాళ వెంకటాపురంలోని యల్లమ్మ అమ్మవారి ఆలయంలో ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పరిటాల ఘాట్ వద్ద కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి ధర్మవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ఆ తర్వాత ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి గుట్టకిందపల్లికి వచ్చారు. అక్కడ 40వ వార్డు నుంచి పాదయాత్రను ప్రారంభించారు. శ్రీరామ్ వస్తున్నారని తెలుసుకుని ప్రతి ఇంటా ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీరామ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ హయాంలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపామని, ఈ తీర్మానంలో తొలి సంతకం చేసింది మాజీ మంత్రి పరిటాల సునీత అని గుర్తు చేశారు. మీ సామాజిక వర్గానికి ఎస్టీ జాబితాలో చేర్చేందుకు నేను ఏం చేయమన్నా చేస్తానని, ఈ విషయం చంద్రబాబు వారి దృష్టిలో ఉందని, నా వంతుగా చంద్రబాబు దృష్టికి కూడా ఈ సమస్యను తీసుకెళ్తానన్నారు. మరోవైపు తొలి రోజు 8 వార్డుల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రతిరోజు గుడ్ మార్నింగ్ అంటూ రెండు గంటలపాటు దుయం పూట షో చేస్తుంటారని అన్నారు. ఆయనకు ప్రజా సమస్యల మీద నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఎప్పుడో వాటిని పరిష్కరించే వారన్నారు. కానీ ఆయనకు చిత్తశుద్ధి లేని కారణంగానే పాదయాత్ర తొలిరోజే వందలాది విజ్ఞప్తులు, సమస్యలు వినిపిస్తున్నారని శ్రీరామ్ అన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను తాను విన్నానని వాటన్నింటినీ నోట్ చేసుకుని రేపు తెలుగుదేశం పార్టీ తరపున ధర్మవరంకి ఒక మేనిఫెస్టో రూపొందిస్తున్నామని, ఆ మేనిఫెస్టోలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం తీసుకున్న చర్యలు ఉంటాయని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తొలి నెలలోనే సమస్యల పరిష్కారం కోసం చర్యలు ప్రారంభమవుతాయని శ్రీరామ్ స్పష్టం చేశారు. ఐదు రోజులపాటు ఈ పాదయాత్ర కొనసాగుతుందన్నారు.

# జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చూద్దాం

## - ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



ఇంటింటా ప్రచారంలో ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి

**ముదిగుబ్బ, జనవరి 4 ప్రభాతవార్త**

రాబోయే ఎన్నికల్లో మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే చూద్దామని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని బండ్లపల్లి, మర్తాడు గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైసిపికి పట్టం కట్టాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వందకు వందశాతం ప్రతి ఒక్కరికి అందుతున్నాయని ప్రభుత్వం అందించే పథకాల కోసం ఏ వ్యక్తిని సంప్రదించకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాలు అందేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఎవరూ ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రజల వద్దకే నేరుగా సంక్షేమ పథకాలు అందించడంలో వైసిపి ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు తీసుకుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతులు చేపట్టి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసిన ప్రభుత్వం ఏదైనా వుందంటే అది వైసిపి ప్రభుత్వమేనన్నారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి గ్రామంలోను ఎక్కడా ఎలాంటి అవినీతికి తావులేకుండా సంక్షేమ పథకాలు అందించడంతో పాటు ప్రతి వీధికి నిష్పక్షపాతంగా సిసి రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. గతంలో పెన్షన్ కోసం పడిగాపులు కాయాల్సిన పరిస్థితి వుండేదని ప్రస్తుతం వైసిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఏ అవ్వతాత పెన్షన్ కోసం పడిగాపులు కాయాల్సిన అవసరం లేదని ప్రత్యక్షంగా లబ్దిదారుల ఇంటికే వెళ్లి పెన్షన్ మొత్తాన్ని అందచేయడం జరుగుతోందన్నారు. అంతేకాకుండా అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం పలు పథకాలను అందించడం జరుగుతోందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పేర్కొన్నారు. గ్రామాల్లో ఇంకా ఎలాంటి సమస్యలైనా వున్నా వెంటనే పరిష్కరించేందుకు తాము సిద్ధంగా వున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సివి నారాయణరెడ్డి, దొరిగిళ్ల నారాయణరెడ్డి, వైస్‌ఎంపిపి గడ్డం వెంకటేశ్వర్‌రెడ్డి, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

# 6న జెఎన్‌టియుఏ 13వ స్నాతకోత్సవం

## - హాజరు కానున్న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్
## - 71 మందికి అందజేయనున్న బంగారు పథకాలు
## - విసి రంగజనార్దన్ వెల్లడి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న విసి రంగజనార్ధన్

**అనంతపురం సిటీ, జనవరి 4 ప్రభాతవార్త**

జెఎన్‌టియుఏ 13వ స్నాతకోత్సవ వేడుకలను శనివారం (6న) నిర్వహించనున్నట్లు జెఎన్‌టియుఏ విసి రంగజనార్ధన్ పేర్కొన్నారు. జెఎన్‌టియుఏలో గురువారం విసి రంగ జనార్ధన్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జెఎన్‌టియుఏ 2008లో కాలేజీ నుంచి యూనివర్సిటీగా మారిందన్నారు. 2010లో మొదటి స్నాతకోత్సవం నిర్వహించారన్నారు. 13వ స్నాతకోత్సవం శనివారం జరగనుందని ఈ కార్యక్రమానికి ఛాన్సలర్ హోదాలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరు కానున్నారన్నారు. అదే విధంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణతోపాటు పలువురు ఉన్నతాధికారులకు హాజరు కానున్నారన్నారు. 2021-22, 2022-23కు విద్యా సంవత్సరానికి సంబంధించి 71 మందికి బంగారు పథకాలు ఈ సందర్భంగా అందజేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా 265 మందికి పిహెచ్‌డి డిగ్రీ పట్టాలు అందించడం జరుగుతుందన్నారు. అదే విధంగా మూడు కేటగిరిలకు సంబంధించి 86,142 మందికి డిగ్రీలను ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. గతంలో పోల్చితే గోల్డ్ మెడల్స్ ఈ ఏడాది పెరిగాయన్నారు. జెఎన్‌టియుఏ ఆడిటోరియంలో నిర్వహించనున్న కార్యక్రమానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో రెక్టార్ విజయ్‌కుమార్, రిజిస్ట్రార్ శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రూ.394 కోట్ల ఆదాయం లక్ష్యం..!

## -జిల్లా ఇంచార్జ్ రిజిస్ట్రార్ పి.వి.ఎన్.బాబు
## -ఉరవకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తనిఖీ



విలేఖరులతో మాట్లాడుతున్న జిల్లా ఇంచార్జ్ రిజిస్ట్రార్ పి.వి.ఎన్.బాబు. చిత్రంలో సబ్ రిజిస్ట్రార్ కె.శ్రీనివాసులు ఉన్నారు.

**ఉరవకొండ, జనవరి 4 ప్రభాతవార్త**

జిల్లాలో రిజిస్ట్రేషన్ల ద్వారా 2023-24 ఆర్థిక సంవత్సరానికి 394 కోట్ల రూపాయలు ఆదాయం సాధించడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతోందని కడప జిల్లా రిజిస్ట్రార్, అనంతపురం జిల్లా ఇంచార్జ్ (ఎఫ్ఏసీ) రిజిస్ట్రార్ పి.వి.ఎన్.బాబు తెలిపారు. గురువారం ఆయన ఉరవకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తనిఖీచేశారు. ఈసందర్భంగా గృహాలరిజిస్ట్రేషన్లపై క్షేత్రస్థాయి పరిశీలన చేసి స్థానిక సబ్ రిజిస్ట్రార్ కె.శ్రీనివాసులుకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా జిల్లారిజిస్ట్రార్ పి.వి.ఎన్.బాబువిలేఖరులతో మాట్లాడుతూ కొత్తగా తీసుకొచ్చిన కార్డు 2.0 ద్వారా ప్రజలకు మరింత మెరుగైన రిజిస్ట్రేషన్ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఐజీఆర్ఎస్‌లో లాగిన్ అయి ఎక్కడి నుంచైనా రిజిస్ట్రేషన్ సేవలు పొందడానికి వీలు ఏర్పడిందన్నారు. సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేయడంవల్ల కాలం వృధాను, మధ్యవర్తి జోక్యాన్ని నివారించడం జరిగిందన్నారు. దీనివల్ల రిజిస్ట్రేషన్ శాఖకు ఆదాయం పెరుగడంతోపాటు ప్రజలకు సులభతరమైన సేవలు పొందడానికి వీలు కలిగిందన్నారు. ఉరవకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో 2023-24 సంవత్సరానికి 14.44 కోట్ల రూపాయల ఆదాయం సమపార్జనను లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని ఆయన వివరించారు.

# వైఎస్సార్ పెన్షన్లను పెంచుతానని మాట ఇచ్చారు రూ.3వేలకు పెంచారు

## - విశ్వసనీయతకు మారు పేరు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. - ఉప్పరపల్లి గ్రామంలో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేపిస్తా, - పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం రూరల్,జనవరి04ప్రభాతవార్త:**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ పెన్షన్లను క్రమక్రమంగా పెంచుతానాని మాట ఇచ్చారని ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లను రూ.3 వేలకు పెంచారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు.గురువారం అనంత రూరల్ మండలంలోని చియ్యేడు,పూలకుంట, ఇటుకలపల్లి, ఆకుతోటపల్లి, మన్నీల,ఉప్పరపల్లి, కందుకూరు,కక్కలపల్లి పంచాయితీలలో గ్రామ సర్పంచులు నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి హజరైయి ప్రజాప్రతి నిధులతో కలసి పెంచిన పెన్షన్లను పెన్షన్‌దారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ జనవరి నెలలోనే వైఎస్సార్ పెన్షన్ల పెంపుతో పాటు చేయూత,వైఎస్సార్ ఆసరా పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతినెల 3 నుంచి 5 పథకాలకు సంబందించిన కార్యక్రమాలను పెడుతున్నారన్నారు.సిఎం జగనన్న పెన్షన్ కింద ఇప్పటీ వరకు రాష్ట్రంలో ఒక లక్ష 20 వేల కోట్లు లబిందదారుల చేతుల్లోకి చేర్చారన్నారు.రాష్ట్రంలో 66 లక్షల పెన్షన్లు అందిస్తున్నారన్నారు.3వేలకు పెన్షన్ పెంచడం ద్వారా పేదలకు భరోసా కల్పిస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో పెన్షన్ కోసం అవ్వతాతలు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉండేదని జగనన్న ప్రభుత్వంలో వలంటర్లీ వ్యవస్థద్వారా పెన్షన్‌దారుల ఇంటికే వచ్చి పెన్షన్ అందజేస్తున్నారన్నారు.రూరల్ మండలంలో 17604 పాత పెన్షన్ల,అదే విధంగా కొత్తగా 367 పెన్షన్ల మొత్తం 17971పెన్షన్లకు రూ.5,404 అమౌంట్‌ను పెన్షన్ల రూపంలో అవ్వతాలకు,అక్కచెల్లెమ్మలకు అందివడం జరుగుతుందన్నారు.గతంలో పరిటాల సునీత నియోజకర్గ అభివృద్దిని గాలికి వదిలేసి కేవలం పరిటాల కుటుంబం,ఆమెబందువులు,టిడిపి నాయకులు మాత్రమే అభివృద్ధి చెందారు తప్పా ప్రజలకు ఒక్క మంచి చేసిండేదిలేదన్నారు. డ్వాక్రా సంఘాల మహిళల కోసం 25 గ్రామాల్లో గ్రామ సమైక్య భవనాలను నిర్మించేందుకు దాతల సహకారంతో తోపుదుర్తి కుటుంబం రూ.38 లక్షల విరాళాలను సేకరించడం జరిగిందన్నారు. ఉప్పరపల్లి గ్రామంలోని ప్రజలకు మంచి అందించడం కోసం ఇక్కడ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయిస్తాన్నాని ఎమ్మెల్యే ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌపిగ్ డిఈ రామ్మూర్తి,ఎంపిడిఓ వై.పుల్లయ్య,పంచాయితీ కార్యదర్శులు ప్రేమ్‌కుమార్,రమాదేవి, నరసింహరెడ్డి, మల్లికార్జునరెడ్డి,మండల కన్వీనర్ గోవిందరెడ్డి,ఎంపిపి వరలక్ష్మి,జెడ్పిటిసి చంద్రకుమార్,వైఎస్ ఎంపిపి కృష్ణారెడ్డి,యూత్ కన్వీనర్ శ్రీనివాసులు, సర్పంచులు, సావిత్రీ శ్రీనివాసులు, గంగాదర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, క్రిష్ణయ్య, భాస్కర్‌రెడ్డి, గురుప్రసాద్, ప్రశాంత్‌కుమార్, ఎంపిటిసిలు కెపి.సోమశేఖర్‌రెడ్డి, సునీల్‌దత్తారెడ్డి, మారెప్ప,రాగేరేవతి పెద్దప్ప,భారతి విజయ భాస్కర్‌రెడ్డి, ఉప సర్పంచులు బండి రమాదేవి భాస్కర్, ఓబిలేసు, బండి రమేష్,మాజీ సర్పచులు, ఎంపిటిసిలు, విఆర్‌ఓలు జయప్రకాష్,రవివర్మ, హరికిరణ్, గోవిందనాయక్, పుల్లన్న, వైకాపా నాయకులు, కార్యకర్తలు, పెన్షన్‌దారులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్

## - కార్మికుల హక్కులను కాలరాస్తున్న వైకాపా సర్కార్ - ఒక్క ఛాన్స్‌తో రాష్ట్రం సర్వనాశనం
## - ఓటనే ఆయుధంతో వైకాపాకు బుద్ధి చెప్పాలి - టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్



మాట్లాడుతున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్



కార్మికుల దీక్షలకు సంఘీభావం తెలుపుతున్న కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, జనవరి 4 ప్రభాతవార్త**

గత ఎన్నికల సమయంలో ప్రజలను మభ్య పెట్టి తప్పుడు హామీలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చారని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. గురువారం పట్టణంలోని మున్సిపల్‌కార్యాలయం వద్ద కార్మికులు చేపట్టిన దీక్షలకు కందికుంట సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్మికుల హక్కులను వైకాపా సర్కార్ కాల రాస్తోందని ధ్వజమెత్తారు. పాదయాత్ర సమయంలో గంపెడు హామీలు ఇచ్చి ఒక్క ఛాన్స్ ఇవ్వండని ప్రాదేయ పడిన జగన్ అధికారం చేపట్టిన తర్వాత అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని విమర్శించారు. ఒక్క ఛాన్స్‌తో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని గుర్తుచేశారు. నాలుగున్నర సంవత్సర కాలంలో ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని తెలిపారు. మున్సిపల్ కార్మికులకు 26వేల రూపాలు క నీస వేతనం, వారి ఖాతాల్లో ఈపిఎఫ్ సొమ్ము వంటి హామీలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. న్యాయయమైన డిమాండ్లను పరిష్కరించడంలో వైకాపా సర్కార్ పూర్తి స్థాయిలో వైఫల్యం చెందిందని ఆరోపించారు. కార్మికుల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని హెచ్చరించారు. ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంగన్‌వాడీలు ఒకవైపు సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు, భవన నిర్మాణ కార్మికులు, ఉపాధ్యాయ వర్గాలు, ఇలా అన్ని వర్గాల వారు రోడ్డెక్కిన పరిస్థితి వైకాపా ప్రభుత్వంలోనే జరిగిందన్నారు. మాట తప్పను మడమ తిప్పనని ప్రగల్బాలు పలికే జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చలేదో తెలపాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని డిమాండ్ చేశారు. ఓటనే ఆయుధంతో వైఎస ఆర్ ప్రభుత్వానికి గట్టిగా బుద్ది చెప్పాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, కార్మికులు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అవ్వతాతలకు అండగా జగనన్న -ఎమ్మెల్యే




పెంచిన పెన్షన్ మొత్తాన్ని ఎమ్మెల్యే పంపిణీ చేస్తున్న దృశ్యం, విద్యార్థులను ఎమ్మెల్యే అభినందిస్తున్న దృశ్యం

**గుత్తి, జనవరి 4 ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా వున్న వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు జగనన్న ప్రభుత్వం అండగా నిలచి ఇచ్చిన హామి మేరకు ప్రతి ఒక్కరికి 3 వేల రూపాయల చొప్పున పెన్షన్లు అందచేస్తోందని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక మార్కెట్‌యార్డు ప్రాంగణంలో గురువారం పెంచిన పెన్షన్ల పంపిణీ కార్య క్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అదేవిధంగా నూతనంగా మంజూరైన మున్సిపాలిటీ పరిధిలోని 98, రూరల్ పరిధిలోని 200 పెన్షన్లను లబ్దిదారులకు అందచేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా మన రాష్ట్రంలోనే పెన్షన్ మొత్తాన్ని వాలంటీర్ల ద్వారా పంపిణీ చేస్తున్న ఘనత సిఎం జగన్‌దేనన్నారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న సిఎం జగన్‌ను ప్రజలు మరోదఫా ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుందన్నారు. తదుపరి జాతీయ స్థాయిలో తైక్వాండో పోటీల్లో ప్రతిభ చూపి రాణించిన సాయితేజ అకాడమి విద్యార్థులను ఆయన అభినందించారు. అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్‌చైర్మన్లు వరలక్ష్మి, పద్మలత, ఎంపిపి విశాలాక్షి, కమీషనర్ శ్రీనివాసులు, ఎంపిడిఒ శ్రీనివాసులు, మార్కెట్‌యార్డుచైర్మన్ సునీలాయాదవ్, వైకాపా మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, పట్టణ, గ్రామీణ కన్వీనర్లు హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్లు శివ, ఫారుక్, వరదరాజులు, రమణ, రమేష్, వెంకటసుబ్బయ్య, సచివాలయం కన్వీనర్లు సుభాష్‌రెడ్డి, రంగస్వామి, జిల్లా నాయకులు ప్రవీణ్‌కుమార్, క్రషర్ మధు, రాజ్‌కుమార్‌రెడ్డి, షఫి, మల్లయ్యయాదవ్, సివి రంగారెడ్డి, వార్డు, గ్రామ సచివాలయాల కార్యదర్శులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీల్లో నిర్దేశిత లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

**మొదటిపేజీతరువాయి..** పేదలందరికీ ఇళ్ళు పథకం చేపట్టిందన్నారు. ఆప్షన్-3 క్రింద సుమారు 6919 ఇళ్ళు ప్రభుత్వం మంజూరుచేసిందని, వీటి నిర్మాణంలో ఆయా ఏజెన్సీలు పురోగతి సాధించాలని సూచించారు. 148 ఇళ్ళు పూర్తయ్యాయని, ఎన్‌ఎస్‌లెవెల్‌లో 9 ఇళ్ళు, బిబిఎల్ క్రింద 2,678 ఇళ్ళు, పిసి లెవల్‌లో 378 ఇళ్ళు, పిబి లెవల్‌లో 2850 ఇళ్ళు, బిఎల్ క్రింద 420 ఇళ్ళు, ఎల్‌ఎల్ క్రింద 144 ఇళ్ళు, ఆర్‌ఎల్ క్రింద 231 ఇళ్ళు, ఆర్‌సి లెవల్‌లో 61ఇళ్ళు వివిధ దశలలో ఉన్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 5 క్షల గృహ నిర్మాణ పనులలో మన జిల్లా 101 శాతం సాధించడం జరిగిందన్నారు. అదే విధంగా హౌసింగ్‌కు సంబంధించి అందరూ అధికారులు కష్టపడి పని చేయాలని ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు,మరుగుదొడ్లుఉండే విధంగా ప్రణాళికలు చేపట్టాలని తెలిపారు. జగనన్నకాలనీల పేరుతో కొత్తగా ఊళ్ళే వెలుస్తున్నాయని, జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం 65,629 ఇళ్ళు నిర్మించడానికి ఆమోదం తెలిపిందన్నారు.

ఇందులో ప్రారంభదశలో 19723, పునాది దశలో 16214, గోడలదశలో 4,217, పైకప్పు దశలో 2484 ఇళ్ళు ఉన్నాయని, కొన్ని గృహాలు గృహప్రవేశం పూర్తీచేయడం జరిగిందన్నారు. జగనన్న కాలనీల్లో అన్ని రకాల మౌళిక సదుపాయాలు వెనువెంటే పూర్తీ చేయాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత హౌసింగ్ అధికారులు, ఎఇఇలు, డిఇలు తదితరులు పాల్గొన్నారు.